# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

## కవితకు కేటీఆర్ బిగ్ షాక్..




సంపుటి : 09 సంచిక : 233 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 02 - సెప్టెంబర్- 2025

## త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం... మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారు




- ‘ఓటర్ అధికార్ యాత్ర’ ముగింపు సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
- యాత్రకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందన్న రాహుల్ గాంధీ
- ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించామన్న రాహుల్ గాంధీ

# మోదీ-పుతిన్ దోస్తీ...




- ఎస్‌సీఓ సదస్సులో మోదీ, పుతిన్‌ల స్నేహంపై చైనాలో జోరుగా చర్చ
- సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్‌గా నిలిచిన ఇద్దరు నేతల సాన్నిహిత్యం
- ప్రధాని మోదీ కోసం 10 నిమిషాలు వేచి చూసిన రష్యా అధ్యక్షుడు పుతిన్
- ద్వైపాక్షిక సమావేశానికి ఒకే కారులో ప్రయాణించిన ఇరు దేశాధినేతలు
- వీబో, బైడులో “పుతిన్ కారులో మోదీ” టాప్ సెర్చ్
- టియాంజిన్ డిక్లరేషన్‌తో ముగిసిన 25వ ఎస్‌సీఓ సదస్సు

ఢిల్లి : షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు కంటే భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య ఉన్న స్నేహబంధమే చైనాలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. సోమవారం చైనాలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వీరిద్దరి సాన్నిహిత్యానికి సంబంధించిన అంశాలే టాప్ ట్రెండింగ్‌లో నిలవడం విశేషం. చైనాలో అతిపెద్ద సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ అయిన ‘వీబో’లో సోమవారం ఉదయం “పుతిన్ కారులో మోదీ ప్రయాణం” అనే అంశం నంబర్ వన్ ట్రెండింగ్‌గా నిలిచింది. అదేవిధంగా, దేశంలోని ప్రముఖ సెర్చ్ ఇంజిన్ ‘బైడు’లో

## సెప్టెంబర్ 1 తర్వాత కూడా అభ్యంతరాలు స్వీకరిస్తాం

### పారాలీగల్ వాలంటీర్లను నియమించాలని బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీకి ఆదేశాలు




ఢిల్లి : బిహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు చేర్పుల దరఖాస్తులను సెప్టెంబర్ 1 తేదీ తర్వాత కూడా తీసుకుంటామని ఈసీ వెల్లడించింది. అయితే వాటిని ఓటర్ జాబితా ఖరారైన తర్వాతే పరిగణనలోకి తీసుకుంటామని సుప్రీంకోర్టుకు తెలిపింది. అభ్యంతరాలకు గడువును పొడిగించడం వల్ల ఓటర్ తుది జాబితా రూపకల్పనపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. ఓటర్ జాబితా ముసాయిదాపై అభ్యంతరాలను స్వీకరించేందుకు సెప్టెంబర్ ఒకటి వరకు ఉన్న డెడ్‌లైన్‌ను పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్లను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. అయితే, సెప్టెంబర్ 30 తర్వాత కూడా ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకు ఎన్నికల సంఘం తెలిపింది. ఇప్పటివరకూ %ూ×=%పై అభ్యంతరం తెలుపుతూ ఆర్జేడీ 10 దరఖాస్తులు మాత్రమే సమర్పించిందని సుప్రీంకోర్టుకు ఈసీ వివరించింది.

### బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీకి ఆదేశాలు

ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరమని మిగతా..2లో

## హరీశ్ రావు, సంతోష్ నాపై కుట్రలు చేశారు




- వారిద్దరు తనపై ఎన్నో కుట్రలు చేశారన్న కవిత
- రేవంత్‌తో వారికి లోపాయికారి ఒప్పందం ఉందని ఆరోపణ
- కేసీఆర్‌కు అంటిన మరక వెనుక హరీశ్ రావు లేరా? అని ప్రశ్న

## కేసీఆర్, హరీష్ రావు మధ్యంతర పిటిషన్లపై కొన్ని ఘడియల్లో విచారణ




కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లపై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది.

హైదరాబాద్, సెప్టెంబర్ 01: కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్లపై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. అందుకోసం చీఫ్ జస్టిస్ బెంచ్‌లో వీరిద్దరి పిటిషన్లు లిస్టు అయినాయి. ఈ నేపథ్యంలో ఈ కేసు సీబీఐకి అప్పగించాలంటూ ప్రభుత్వ నిర్ణయంపై మంగవారం కోర్టులో వాదనలు జరగనున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. లక్షల కోట్లు ప్రజా ధనాన్ని వినియోగించి.. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది.

## దిశ మార్చుకున్న అల్పపీడనం!

## ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

- వాయువ్య బంగాళాఖాతంలో రానున్న 12 నుంచి 36 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వెల్లడించిన వాతావరణ కేంద్రం



హైదరాబాద్: వాయువ్య బంగాళాఖాతంలో రానున్న 12 నుంచి 36 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్?లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దిశ మార్చుకున్న అల్పపీడనం : కానీ అల్పపీడనం బంగాళాఖాతంలో దిశ మార్చుకున్నట్లు తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. దీంతో రాగల 24 గంటల్లో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు : బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నుంచి భారీ వర్షం పడింది. గూడూరు మండలం భూపతిపేటలో అత్యధికంగా 12 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. ఈ వర్షానికి వంకలు, వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో కొన్ని గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. మిగతా..2లో

## అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం.. 622 మంది మృతి

మరో 1500 మందికిపైగా గాయపడ్డారని వెల్లడించింది.

బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని, కునార్ ప్రజలకు సహాయం అవసరమని వెల్లడించారు.



కాబూల్: అఫ్ఘానిస్థాన్‌లో ఘోర ప్రకృతి విపత్తు సంభవించింది. గంటల వ్యవధిలో ఐదు సార్లు భూకంపం రావడంతో భారీగా ప్రానష్టం సంభవించింది. ఆదివారం రాత్రి 11.47 గంటల ప్రాంతంలో పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉన్న కునార్ ప్రావిన్స్‌లో 6.0 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్‌కు 27 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నదని ఎన్‌సీఎస్ వెల్లడించింది. దీంతో కునార్, లాఘ్మన్ ప్రావిన్సుల్లో భూప్రకంపణలు సంభవించాయి. చాలాచోట్ల భవనాలు కుప్పకూలిపోయాయి. మిగతా..2లో

## ఆగస్టులోనూ జీఎస్టీ వసూళ్ల జోరు.. ఖజానాకు రూ. 1.86 లక్షల కోట్లు!

- గత ఏడాదితో పోలిస్తే 6.5 శాతం వృద్ధి నమోదు
- వరుసగా ఎనిమిదో నెల రూ. 1.8 లక్షల కోట్ల మార్కును దాటిన కలెక్షన్లు
- పన్నుల శ్లాబుల మార్పుపై త్వరలో భేటీ కానున్న జీఎస్టీ మండలి
- భారత జీడీపీ వృద్ధి అంచనాలను 6.7 శాతానికి పెంచిన మోర్గాన్ స్టాన్లీ




దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉందనడానికి సంకేతంగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. 2025 ఆగస్టు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 1.86 లక్షల కోట్లు సమకూరినట్లు కేంద్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 6.5 శాతం అధికం. వరుసగా ఎనిమిదో నెల జీఎస్టీ వసూళ్లు రూ. 1.8 లక్షల కోట్ల మార్కును దాటడం దేశంలో పెరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలకు అద్దం పడుతోంది. ఆగస్టు నెలలో దేశీయ లావాదేవీల ద్వారా మిగతా..2లో

## దివ్యాంగుల పెన్షన్ ను రూ.15 వేలు పెంచిన ఘనత మా ప్రభుత్వానిదే





- రాష్ట్రవ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ
- తెనాలిలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు నగదు అందజేసిన మంత్రి నాదెండ్ల
- మొత్తం 63.61 లక్షల మందికి రూ. 2746 కోట్లు విడుదల
- పారదర్శకత కోసమే ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నామన్న మంత్రి

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

# వైఎస్సార్సీపీకి చంద్రబాబు సవాల్

- అన్నమయ్య జిల్లాలోని మునక్కాయలవారిపల్లెలో పర్యటించిన సీఎం చంద్రబాబు
- పింఛన్ల పంపిణీ అనంతరం బోయనపల్లి ప్రజావేదిక సభలో ప్రజలతో ముఖాముఖి
- ముందుగా దివ్యాంగురాలైన సుమిత్రమ్మకు సీఎం స్వయంగా పింఛన్ నగదు అందజేశారు.




అమరావతి : రాజకీయ జీవితంలో తాను ఏనాడూ విశ్రాంతి తీసుకోలేదని సీఎం చంద్రబాబు అన్నారు. పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలనేదే తన ఆశయమని తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట మండలం మునక్కాయలవారిపల్లెలో పర్యటించిన సీఎం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దివ్యాంగురాలైన సుమిత్రమ్మకు సీఎం స్వయంగా పింఛన్ నగదు అందజేశారు. అనంతరం బోయినపల్లిలోని దోబీ ఘాట్?లో రజకులను పలకరించి ప్రభుత్వం నెలా నెలా అందిస్తున్న పథకాలపై ఆరా తీశారు. ఆ తర్వాత వారిని ఇబ్బందులు ఉన్నాయా అడగగా షెడ్లు కావాలని, అలానే దుస్తులు ఆరేసుకునేలా సౌకర్యాలు కల్పించాలని రజకులు కోరారు. వెంటనే అక్కడ షెడ్లు నిర్మించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమం అనంతరం బోయనపల్లి ప్రజావేదిక సభలో సీఎం పాల్గొని ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎవరైనా పింఛను తీసుకోకున్నా వచ్చే నెల అందిస్తున్నామని పేదల జీవితాల్లో వెలుగులు రావాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేస్తేనే మార్పులు వస్తాయని

## తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయం



- ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని డిప్యూటీ సీఎం పవన్ కొనియాడారు.
- ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

అమరావతి: ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనియాడారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

# మోదీ-పుతిన్ దోస్తీ...

"మోదీ-పుతిన్ ఆలింగనం చేసుకుని, చేతిలో చేయి వేసి మాట్లాడుకున్నారు" అనే అంశం కోసం నెటిజన్లు ఎక్కువగా వెతికారు. ఎస్‌సీఓ సదస్సు ప్రాంగణం నుంచి ద్వైపాక్షిక సమావేశ వేదిక వద్దకు వెళ్లేందుకు ప్రధాని మోదీ కోసం పుతిన్ దాదాపు 10 నిమిషాల పాటు వేచి చూశారని, ఆ తర్వాత ఇద్దరూ ఒకే కారులో కలిసి ప్రయాణించారని వార్తలు వెలువడటంతో ఈ ట్రెండ్ ఒక్కసారిగా ఊపందుకుంది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య ఉన్న "ప్రత్యేక స్నేహానికి" నిదర్శనమని చైనా సోషల్ మీడియా యూజర్లు అభిప్రాయపడుతున్నారు. ఎక్స్ (గతంలో ట్విట్టర్) తరహాలో పనిచేసే వీబో, చైనాలో అత్యంత ప్రజాదరణ పొందిన సెర్చ్ ఇంజిన్ బైడులలో మోదీ-పుతిన్‌ల బంధంపై ప్రజలు విపరీతమైన ఆసక్తి చూపారు. ఇదిలా ఉండగా, టియాంజిన్‌లో జరిగిన 25వ ఎస్‌సీఓ దేశాధినేతల మండలి సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ, తన రెండు రోజుల పర్యటనను ముగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో పాటు పలువురు ప్రపంచ నేతలతో చర్చలు జరిపారు. సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు, చైనా ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. సదస్సులో ప్రసంగించిన మోదీ, భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే మూడు స్తంభాలపై భారతదేశ వైఖరిని స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై సమష్టి పోరాటం, స్టార్టప్‌లు, యువత, సాంస్కృతిక మార్పిడికి మరిన్ని అవకాశాలు కల్పించాలని ఆయన పిలుపునిచ్చారు. సదస్సు ముగింపులో "టియాంజిన్ డిక్లరేషన్"ను ఆమోదించారు. ఎస్-సీఓ తదుపరి అధ్యక్ష బాధ్యతలను కిర్గిజ్‌స్థాన్ స్వీకరించింది.

## అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం.. 622 మంది మృతి

దీంతో ఇప్పటివరకు 622 మంది మరణించారని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది. మరో 1500 మందికిపైగా గాయపడ్డారని వెల్లడించింది. భూకంపం ప్రభావం కునార్ ప్రావిన్స్‌లో అత్యధికంగా ఉన్నది. మృతుల్లో 610 మంది ఈ ప్రావిన్స్‌కు చెందినవారే ఉన్నారు. నంగర్హార్ ప్రావిన్స్‌లో 12 మంది ఉన్నారని అధికారులు తెలిపారు. కాగా, భూకంపం ధాటికి పలు గ్రామాల్లోని ఇండ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విపత్తు ధాటికి కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్సులు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ఇండ్లు కూలిపోవడంతో పలు కుటుంబాలు వీధిన పడ్డాయని చెప్పారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని, కునార్ ప్రజలకు సహాయం అవసరమని వెల్లడించారు. ప్రతి ఐదు నిమిషాలకు ఒకరు చొప్పున బాధితులు దవాఖానలో చేరుతున్నారని డాక్టర్ ములాదాద్ తెలిపారు. ఆయన కునార్ ప్రావిన్స్ రాజధాని అసదాబాద్‌లో ఉన్న ప్రావిన్సియల్ దవాఖానలో సేవలు అందిస్తున్నారు. ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 188 మంది క్షతగాత్రులు దవాఖానలో చేరారరని వెల్లడించారు. ఇలాంటి పరిస్థితిని గతంలో తామెప్పుడూ చూడలేదని, హాస్పిటల్‌లో అత్యవసర పరిస్థితి విధించామని తెలిపారు. ప్రస్తుతం భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య మరింత పెరగవచ్చని అధికారులు తెలిపారు. కాగా, గతేడాది అఫ్ఘానిస్థాన్‌లో వరుసగా సంభవించిన భారీ భూకంపాల వల్ల 1000 మందికిపైగా మరణించారు.

## త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం...
## మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారు

ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని, త్వరలో మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని వ్యాఖ్యానించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా పాట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని దెబ్బతీస్తామంటే బీజేపీని అనుమతించేది లేదని అన్నారు. అందుకే ఈ యాత్రను నిర్వహించామని, ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందని అన్నారు మహారాష్ట్ర, కర్ణాటకలలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా నిరూపించామని వెల్లడించారు. ఓట్ల చోరీ అంటే హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంలో త్వరలో హైడ్రోజన్ బాంబును పేల్చుతామని ఆయన అన్నారు.

## హరీశ్ రావు, సంతోష్ నాపై కుట్రలు చేశారు:
## కవిత సంచలన ఆరోపణలు

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ తనపై ఎన్నో కుట్రలు చేశారని, అయినప్పటికీ తాను నోరు మెదపలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హరీశ్ రావు, సంతోష్ వెనుక రేవంత్ రెడ్డి ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు. వారి మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని ఆమె అన్నారు. అందుకే రేవంత్ రెడ్డి వారిద్దరిని ఏమీ అనడం లేదని అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయిందని రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని, అందులో ఐదేళ్ల పాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్ రావు పాత్ర లేదా? అని ప్రశ్నించారు. సంతోష్, హరీశ్ రావు, మేఘా ఇంజినీరింగ్ వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందని ఆమె అన్నారు. ఈరోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నానని అన్నారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి, లేకపోతే ఏంటి అని ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇది తన తండ్రి పరువుకు సంబంధించిన విషయమని ఆమె అన్నారు. తన లేఖ గతంలో బయటకు వచ్చినప్పటికీ తాను ఎవరి పేర్లనూ బయటపెట్టలేదని తెలిపారు. కేసీఆర్ జనం కోసం పనిచేస్తే అవతలి వాళు ఆస్తుల పెంపు కోసం పనిచేశారని ఆరోపించారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారని కవిత అన్నారు. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఇబ్బంది పడ్డారు... అలాంటి దేవుడి లాంటి వ్యక్తిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశించడం బాధగా ఉందని అన్నారు. కేసీఆర్‌ను నిన్న అన్ని మాటలు అంటుంటే ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లు పెడతారు కానీ సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఎందుకు పోరాడటం లేదని ప్రశ్నించారు. బీహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను బలి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీబీఐ కాదు.. ఇంకే విచారణ జరిపినా కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## కేసీఆర్, హరీష్ రావు మధ్యంతర
## పిటిషన్లపై కొన్ని ఘడియల్లో విచారణ

అయితే అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు మేడిగడ్డ బ్యారేజీలో పగుళ్లు ఏర్పాడ్డాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ స్పష్టమైన హామీ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అనంతరం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. ఆ జాబితాలో కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేందర్, పలువురు ఐఏఎస్, నీటిపారుదల, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులను సైతం ఉన్నారు. ఈ కమిషన్ తన నివేదికను ఇటీవల ప్రభుత్వానికి అందజేసింది. లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నిర్మించిన ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్త, కర్మ, క్రియా అంతా బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ అని స్పష్టం చేసింది. అలాగే ఆర్థిక మంత్రులుగా పని చేసిన హరీష్ రావు, ఈటల రాజేందర్ సైతం బాధ్యులని పేర్కొంది. వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో తమను అరెస్ట్ చేయవద్దంటూ కేసీఆర్, హరీష్ రావులు ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు. అయితే తాజాగా ఈ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలంటూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా నిర్ణయించి.. ప్రకటించారు. ఈ నేపథ్యంలో తమపై ముందస్తుగా ఎటువంటి చర్యలు తీసుకోకుండా.. ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ వీరిద్దరు తెలంగాణ హైకోర్టులో మధ్యంతర పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే.

## దిశ మార్చుకున్న అల్పపీడనం!
## - ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు

బయ్యారం మండలం అల్లిగూడెం శివారులో పంది పంపుల వాగు బ్రిడ్జి పై నుంచి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఏజెన్సీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా గార్ల మండల కేంద్రం శివారులో లోలెవల్ బ్రిడ్జి పై నుంచి పాకాల వాగు ప్రవహించడంతో మద్దివంచ, రాంపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ వర్షానికి ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలోని సీఎస్ఐ కాలనీలోకి భారీగా వరద నీరు చేరింది. ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## ఆగస్టులోనూ జీఎస్టీ వసూళ్ల జోరు..
## ఖజానాకు రూ. 1.86 లక్షల కోట్లు!

వచ్చిన ఆదాయం 9.6 శాతం పెరిగి రూ. 1.37 లక్షల కోట్లకు చేరింది. అయితే, దిగుమతులపై పన్ను 1.2 శాతం తగ్గి రూ. 49,354 కోట్లుగా నమోదైంది. రీఫండ్స్ మినహాయించిన తర్వాత నికర జీఎస్టీ ఆదాయం రూ. 1.67 లక్షల కోట్లుగా ఉందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 10.7 శాతం వృద్ధిని సూచిస్తోందని ప్రభుత్వం తెలిపింది. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో జీఎస్టీ మండలి త్వరలో సమావేశం కానుంది. ఈ సమావేశంలో పన్నుల హేతుబద్ధీకరణపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. చాలా వస్తువులపై 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులను ప్రవేశపెట్టడం, సిగరెట్లు, పొగాకు, చక్కెర పానీయాల వంటి 'సిన్ గూడ్స్'పై 40 శాతం ప్రత్యేక పన్ను విధించడం వంటి ప్రతిపాదనలపై చర్చించనున్నారు. ఇదే సమయంలో, ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత ఆర్థిక వ్యవస్థపై తన అంచనాలను మరింత మెరుగుపరిచింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశ జీడీపీ 7.8 శాతం వృద్ధిని నమోదు చేయడంతో,

# దివ్యాంగుల పెన్షన్ ను రూ.15 వేలు పెంచిన ఘనత మా ప్రభుత్వానిదే

మొదటి పేజి తరువాయి

అమరావతి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పేరిట పెన్షన్ల పంపిణీ చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇవాళ (సెప్టెంబరు 1) రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ జరుగుతోంది. సెప్టెంబర్ నెల కోటా కింద రాష్ట్రవ్యాప్తంగా 63,61,380 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం రూ. 2,746.52 కోట్లను విడుదల చేసింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంత్రి నాదెండ్ల మనోహర్, గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని జాగర్లమూడి గ్రామంలోని సుల్తానాబాద్ కాలనీల్లో పర్యటించి, లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత తీసుకువచ్చేందుకే లబ్ధిదారుల ఇంటి వద్దకే నేరుగా పెన్షన్ మొత్తాన్ని అందిస్తున్నామని తెలిపారు. కేవలం తెనాలి నియోజకవర్గంలోనే 35,563 మందికి రూ. 14.99 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సాధారణ



పెన్షన్‌ను రూ. 2,000 నుంచి రూ. 4,000కు, దివ్యాంగుల పెన్షన్‌ను అర్హతను బట్టి రూ. 6 వేలు, రూ. 10 వేలు, రూ. 15 వేలకు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు వంటి నిస్సహాయ వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దేశంలోనే సామాజిక భద్రతా పెన్షన్లకు అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న వితంతువులకు కూడా త్వరలోనే పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.


### స్థానిక అభివృద్ధికి హామీ

ఈ పర్యటనలో భాగంగా మంత్రి నాదెండ్ల మనోహర్ పలు స్థానిక అభివృద్ధి పనులపై హామీ ఇచ్చారు. జాగర్లమూడిలో సదరం క్యాంపు ఏర్పాటు చేస్తామని, పాఠశాల భవనం, పంచాయతీ కార్యాలయం, రహదారుల నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఈ నెలలో 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తామని, సైడ్ కాలువల ఆధునీకరణ, రక్షిత మంచినీటి సరఫరా వంటి పనులు పూర్తి చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ, త్వరలో స్మార్ట్ రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ ప్రాంతంలో నిమ్మ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? వైఎస్సార్సీపీకి చంద్రబాబు సవాల్

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాయలసీమ ఇకనుంచి రాళ్ల సీమ కాదని రతనాల సీమ అంటూ చెప్పారు. అప్పులు చేసిన ఏ కుటుంబం కూడా బాగుపడదని, ఆదాయం పెంచుకున్నప్పుడే జీవితాల్లో మార్పు వస్తుందని సీఎం అన్నారు. అదే మీకు చివరిరోజు: రాష్ట్ర విభజన తర్వాత మనకు అనేక కష్టాలు వచ్చాయని కానీ 2014-19 మధ్య దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధిని చేసి చూపించామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలకు మళ్లీ స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. దేశాభివృద్ధికి ప్రధాని మోదీ అనేక సంస్కరణలు తెస్తున్నారని, అలానే దేశాభివృద్ధిలో మన రాష్ట్రం కీలకపాత్ర పోషించాలని సూచించారు. గత పాలకులు అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడుకున్నారని కానీ తమ పార్టీ ఎప్పుడూ ప్రజల కోసమే అధికారం ఉపయోగిస్తోందని వివరించారు. ఆడవాళ్లపై అఘాయిత్యాలు చేస్తే అదే మీకు చివరిరోజు జాగ్రత్త అని సీఎం హెచ్చరించారు. వైఎస్సార్సీపీ నా సవాల్?కి సిద్ధమా: వైఎస్సార్సీపీ నేతలు మొన్నటివరకు సిద్ధం సిద్ధం అని ఎగిరిపడ్డారు కానీ అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమా? అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అంటూ సీఎం సవాల్ విసిరారు. మొన్న జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధమని, అలానే వివేకా హత్య, కోడికత్తి డ్రామా, గులకరాయి నాటకాలపైనా చర్చకు సిద్ధమని అన్నారు. వైఎస్సార్సీపీ హయాంలో అనర్హులు కూడా దివ్యాంగుల పింఛను తీసుకున్నారని కానీ నిజమైన దివ్యాంగులకు మేం న్యాయం చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు రాయలసీమలో రక్తం




పారించారని కానీ కూటమి వచ్చాక రాయలసీమలో సాగునీరు పారిస్తున్నామని చంద్రబాబు అన్నారు.

# సెప్టెంబర్ 1 తర్వాత కూడా అభ్యంతరాలు స్వీకరిస్తాం

మొదటి పేజి తరువాయి

జస్టిస్? సూర్యకాంత్?, జస్టిస్? జ్యోమలా బాగ్చితో కూడిన ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. ను విశ్వాసానికి సంబంధించిన సమస్యగా అభివర్ణించింది. దీనిపై వస్తున్న వాదనలు, అభ్యంతరాలను ఓటర్లు, రాజకీయ పార్టీలు నివృత్తి చేసుకునేందుకు పారాలీగల్ వాలంటీర్లను నియమించాలని బిహార్ లీగల్ సర్వీస్ అథారిటీని ఆదేశించింది. దీనిపై రహస్య నివేదికలను జిల్లా జడ్జీలకు సమర్పించాలని పారాలీగల్ వాలంటీర్లకు ధర్మాసనం ఆదేశాలు జారీచేసింది. వాటిని ఈనెల 8న పరిశీలిస్తామని తెలిపింది.

### సెప్టెంబర్ 1 వరకు డెడ్?లైన్? పెట్టిన ఈసీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదా జాబితాను ఆగస్టు 1న ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీనిని ప్రధాన రాజకీయ పార్టీలకు అందించడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో పెట్టింది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 1లోగా తెలియజేయాలని పేర్కొంది.

### '89 లక్షల ఫిర్యాదులను ఈసీ తిరస్కరించింది'

మరోవైపు బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో




పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అవకతవకలపై తమ పార్టీకి చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల సంఘానికి 89 లక్షల ఫిర్యాదులు సమర్పించారని సీనియర్ నాయకుడు పవన్ ఖేడా చెప్పారు. అయితే వాటన్నింటినీ ఈసీ తిరస్కరించిందని తెలిపారు. ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరగడంతో ఈసీ ఉద్దేశాలపై తమకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. బిహార్‌లో ప్రక్రియ మరోసారి నిర్వహించాలని డిమాండ్ చేశారు. 90వేల 540 బూత్‌ల నుంచి 65 లక్షల మంది బిహార్ ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారని తెలిపారు. ఒక్క ఓటరుకు రెండు ఎపిక్ నంబర్లు కేటాయించినా కేసులు చాలా ఉన్నాయని అన్నారు. అయితే, ఓటర్ల తొలగింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇప్పటి వరకు కాంగ్రెస్ నుంచి ఒక ఫిర్యాదూ రాలేదని బిహార్ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం పేర్కొంది.




**హైదరాబాద్, సెప్టెంబర్ 1:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదిత్య గార్డెన్ పాండురంగ అపార్ట్మెంట్‌లో ఆదివారం వినాయక నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అపార్ట్మెంట్ వాసులంతా కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తి భరితమైన వాతావరణంలో వేదమంత్రాల నడుమ పూజలు, హారతులు నిర్వహించగా గణనాథుడి నినాదాలతో అపార్ట్మెంట్ అంతటా ఘనత నెలకొంది. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మహిళలు, పిల్లలు ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొని సంబరాలు మరింత సందడిగా మార్చారు. వినాయకుడి శోభాయాత్ర సంగీతబృందం, మేళతాళాల మధ్య సాగి అందరినీ ఆకట్టుకుంది. సాయంత్రం చిన్న పిల్లలు, మహిళలకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చిన్నారులు సాంప్రదాయ నృత్యాలు, పాటలతో తమ ప్రతిభను ప్రదర్శించగా, మహిళల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి అందరినీ మంత్రముగ్ధులను చేసింది. అపార్ట్మెంట్ ప్రతినిధులు మాట్లాడుతూ "ప్రతి ఏడాది గణేశ నిమజ్జనాన్ని మేమంతా కలిసికట్టుగా ఘనంగా నిర్వహిస్తాం. ఇది కేవలం మతపరమైన వేడుక మాత్రమే కాదు, అందరి ఐక్యతను, స్నేహాన్ని పెంపొందించే పండుగ" అని పేర్కొన్నారు. మొత్తం మీద ఆదిత్య గార్డెన్ పాండురంగ అపార్ట్మెంట్‌లో జరిగిన వినాయక నిమజ్జనోత్సవం భక్తి, ఆనందం, ఉత్సాహం, సాంస్కృతిక కార్యక్రమాల సమ్మేళనంగా ప్రతి ఒక్కరికి చిరస్మరణీయంగా నిలిచిపోయింది.

# సంపాదకీయం

## బైరాగి సంశయ పథం

“నాకు తెలుసు నాకు తెలుసు ప్రళయవేదనా పంకిల ప్రపంచ పథం మధ్య ప్రేమలు పొసగవనీఈ బండరాళ్లపైన ఏ మొక్కలూ ఎదగవనీ మనమంతా చీకటిలో ఆకటితో పోరాడే అస్వతంత్ర సైనికులమనీ...” అంటూ అసమ జీవితాలను కవిత్వంగా మలచినవాడు ఆలూరి బైరాగి. ఆయనకు ఇది శతజయంతి సంవత్సరం. వెంకట్రాయుడు సరస్వతమ్మ దంపతులకు 1925 సెప్టెంబర్ 5న తెనాలి దగ్గర ఐతానగరంలో జన్మించాడు బైరాగి. పాఠశాలకు వెళ్లి చదువుకున్నది రెండవ తరగతి వరకు మాత్రమే. తండ్రి దేశభక్తుడు అవడంతో బైరాగిని హిందీ చదువుకోమని ప్రోత్సహించాడు. ఎలమంచిలి వెంకటప్పయ్య స్థాపించిన హిందీ పాఠశాలలో చదువుకుంటూ తరువాత హిందీలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఉత్తరభారతం వెళ్ళాడు బైరాగి. హిందీ భాషా సాహిత్యాలను చదువుకుంటున్న ప్రాథమిక దశలోనే హిందీలో కవిత్వం రాయడం ప్రారంభించాడు. బిహార్ లోని ముజఫర్ పూర్‌లో జరిగిన కవి సమ్మేళనంలో 15వ కేటనే పాల్గొని హిందీ సాహిత్య ప్రముఖులతో ప్రశంసలు అందుకున్నాడు. తొలినాళ్లలో రాసిన హిందీ కవితలు అన్నింటిని కలిపి ‘పలాయన్’ పేరుతో కవితా సంపుటిని ప్రచురించాడు. తెనాలి తిరిగి వచ్చిన బైరాగి గుంటూరుకు సమీపంలోని పత్తిపాడులో హిందీ ఉపాధ్యాయుడుగా చేరాడు. 1942లో స్వాతంత్ర్యం కోసం గాంధీజీ పిలుపుమేరకు జరుగుతున్న క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. ఆ తరువాత ఎం.ఎన్. రాయ్ రాడికల్ హ్యూమనిజం ప్రభావానికి లోనై రాడికల్ డెమోక్రటిక్ పార్టీలో కొంతకాలం పనిచేశాడు. తెలుగులో పిల్లల మాసపత్రికగా అత్యంత ఆదరణ పొందిన ‘చందమామ’ను హిందీలో కూడా ప్రచురించాలని నిర్వాహకులు అనుకున్నప్పుడు, వారిలో ఒకరైన ఆలూరి చక్రపాణి తన అన్న కుమారుడైన బైరాగిని ఆ పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు నిర్వహించడానికి ఆహ్వానించాడు. అలా బైరాగి హిందీ ‘చందమామ’కు తొలి సంపాదకుడయ్యాడు. అయితే తొలి నుంచి ఎటువంటి కట్టుబాట్లకు నియమ నిబంధనలకు లొంగి ఉండే అలవాటు లేని కారణాన, ఆ పత్రికలో ఎక్కువ కాలం కొనసాగ లేకపోయాడు. నెల పొడవునా చేయాల్సిన పనిని వారం రోజుల్లో ముగించి తనకి ఇష్టమైనవి చదువుకుంటూ గడపడం బైరాగి బాబాయి చక్రపాణికి నచ్చలేదు. దానితో చందమామకు రాజీనామా చేసి తిరిగి తెనాలి చేరుకున్నాడు. ‘చందమామ’లో పనిచేసిన కాలంలో బాలల కోసం అనేక రచనలు చేశాడు. పిల్లల గేయాలు రాసేటప్పుడు బైరాగి భాష సులభగ్రాహ్యంగా, అలతి అలతి పదాలతో ఉండడం గమనార్హం: “చీకటి పడింది తల్లి దీపం చూపవేలనే/ మాకై దీపం చూపవేలనే/ ఆటపాటల ప్రొద్దు బుచ్చినవి/ పిట్టలు గూటికి తిరిగి వచ్చినవి/ రెక్కలార్చి పవలెల్ల నొచ్చినవి/ సంజమసక నిన్ను దరియ వచ్చితిమి కోపమేలనే/ మాకై దీపం చూపవేలనే/ పాపపుణ్యములు పరిచిన బాటలు/ కూడని వేడుక కూడిన చోటుల/ పయనించాం మా పసి చెలగాటాల/ మలిన దేహులము చల్లని చేతులు చూపవేలనే” ఇలా ఉంటుంది ఆ శైలి. జీవించి ఉన్నంతకాలం బైరాగి కవితా లోకానికి దూరంగానే ఉండిపోయాడు. దానికి ప్రధాన కారణం ఆయన కవిత్వంలో చూపిన స్వతంత్ర, స్వేచ్ఛాతత్వం. ఆయనది ఏ ఇజానికీ లొంగని నవ్య మానవతా దృక్పథం అనుకోవచ్చు. పత్తిపాడులో పని చేస్తున్నప్పుడూ, అంతకంటే ముందు కాలం లోనూ రాసిన కవితలు అన్నింటినీ ‘చీకటి నీడలు’ పేరుతో కవితా సంపుటిగా తెచ్చాడు. బైరాగి కవిత్వం ఆధునిక నవ్య కవిత వాదాన్ని ముందుకు తెచ్చింది. శ్రీశ్రీ అభ్యుదయ కవితా జ్వాలలు, కృష్ణశాస్త్రి భావ కవితా వీచికలకు భిన్నంగా బైరాగి తనదైన కవిత్వాన్ని పాఠక లోకానికి అందజేశారు. అప్పటికే ఉగాది, దీపావళి లాంటి పండుగలకు సందర్భోచిత కవిత్వం రాయడం కవులకు పరిపాటి అయింది. అయితే బైరాగి కొత్త ధోరణితో దీపావళి కవితను రాశారు: “దీపావళి ఉత్సవమండి/ దీపావళి చేద్దాం రండి/ ఆకాశం మండిద్దామా/ పాతాళం తగలేద్దామా/ దీపావళి చేద్దామా/ నరకాసురు డెందుకు ప్రపంచ/ నరకాన్నే మసి చేద్దామా/ కాటుకలా నల్లని చీకటి/ జ్యోతుల బంధించిన వాకిటి/ తలుపులు పగలేద్దామా” ఇలా%-% ఇక్కడ దీపావళి ఏ ఆనందాల కోసం జరుపుకుంటున్నామో అవి అందరివీ కాదనీ, ప్రపంచమంతా ఇంకా నరక కూపం లోనే ఉందనీ, ఆ నరకాన్ని మసి చేసే దీపావళిని జరుపుకుందామనీ ఇక్కడ పిలుపు ఇస్తున్నాడు. బైరాగి ‘నూతిలో గొంతుకలు’ ఒక సంశయాత్మక కావ్యం. దీనిలో మానవుడు “ఏది త్రోవ?” అని అడుగుతాడు. అనేక ఆవేదనలతో నడుస్తున్న జీవితంలో ఏది కర్మ, ఏది కర్మ క్షేత్రంలో తక్షణికం, ఏది కర్మ తరువాత బాధ అనే అంశాలను షేక్స్పియర్ నాటకంలోని ‘హామ్లెట్’, మహాభారతంలోని ‘అర్జునుడు’, క్రైమ్ అండ్ పనిష్మెంట్ నవలలోని ‘రాస్కోల్నికోవ్ పాత్రల ద్వారా చర్చకు పెడతాడు. బైరాగి కవితలలో నైరాశ్యం, నిస్పృహ, ఆత్మ చింతన ప్రస్ఫుటంగా కనబడుతుంది. అయితే ఆయన నైరాశ్యం మనసును కిందకు లాగివేసేది కాదు. అంతరాత్మను తొలగించే ప్రభంజనం లాంటిది అంటాడు పాలగుమ్మి పద్మరాజు. ఆనాటి కవిత్వావరణంలో తాను ఇమడలేనని, తన బాట వేరని అంటూ, “నేను మీ కవిని కాను” అని ప్రకటించుకున్నాడు బైరాగి. “నాదాల, నినాదాల, వివాదాల బాణ సంచాలు ప్రేల్చడానికి/ రంగు రంగుల మతాబాలు కాల్చడానికి/ చిలుకలాగు సూక్తులు పలకడానికి/ శాక్రిన్ తేనె సోన లొలకడానికి/ మహామహులకు అభినందన వందనలు తెలపటానికి/ ఇష్టం లేని కృపణప్రశంసల తీయని విషం కలపటానికి/ నేను మీ కవిని కాదు” అంటాడు. “నిధనం వంటి ధనం చేసే సత్కారాలు, సన్మానాలు/ జరీ అంచుల శాలువాలు, చందన తాంబూలాలు, పూలగుత్తులు, హారాలు/ కవితాసతి శవసంస్కృతి క్రతువులోన తీరని అవమానాలు,

ఆ సాయంత్రం ఎవరో అపరిచితుడు ఇంటి తలుపు ముందుకు వచ్చాడు. ‘నాన్నగారు ఉన్నారా?’ అని అడిగాడు. ‘లేరండీ... బయటకు వెళ్లారు’ అని చెప్పాడు ఇంటి బాలుడు. ఆ బాలుడి నాన్న ఆ చిన్న ఊరికి పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్‌గా ఎన్నికై ఉన్నాడు. ‘ఈ కానుక ఇక్కడ పెట్టి వెళ్లనా?’ అని అడిగాడా అపరిచితుడు. అందుకు కనీసం తల్లి అనుమతి కావాలని బాలుడు తల్లిని అడిగాడు. ఆమె ఆ సమయానికి ప్రార్థనలో ఉండి బదులు ఇవ్వలేదు. ‘సరే... పెట్టి వెళ్లండి’ అన్నాడా బాలుడు. కాసేపటికి తండ్రి వచ్చాడు. కానుకను చూశాడు. ‘ఎవరిచ్చారు ఇది’ అని బాలుడిని అడుగుతూ కానుక తెరిచి చూశాడు. అందులో ఖరీదైన ధోతి, మిఠాయిలు, పండ్లు ఉన్నాయి. చిన్నచీటీ కూడా ఉంది ఆయన పేరున, కానుకిచ్చిన వ్యక్తి సంతకంతో. అందాక ఆ బాలుడు ఎన్నడూ చూడనంత కోపం వచ్చింది తండ్రికి. ‘ఎవరు తీసుకోమన్నారు నిన్ను’ గద్దించి అడిగేసరికి బాలుడు భయంతో ఏడుపు అందుకున్నాడు. ‘నిన్నూ’... ఒక దెబ్బ వేశాడు. తల్లి కొడుకును పొదువుకుంది. తండ్రి కళ్లల్లో సిగ్గుతో, అవమానంతో కన్నీరు ఉబికింది. ‘చూడు... ఇది కానుక. నా నుంచి ప్రయోజనం పొందడానికి ఇచ్చి వెళ్లింది. నేను పదవిలో ఉండగా తరతమ భేదం లేకుండా చేయవలసిన సాయం అందరికీ చేస్తాను. ఇలా కానుక తీసుకుంటే చేయకూడని సాయం కూడా చేయాల్సి రావచ్చు. మన ధర్మంలో కానుకలు నిషిద్ధం. మనుస్మృతిలో కూడా కానుకలు మనిషిలోని దైవిక కాంతిని హరిస్తాయి అని ఉంది. కాబట్టి ఇలాంటి తప్పు జీవితంలో చేయకు’ అని కొట్టిన చేత్తోనే దగ్గరికి తీసుకున్నాడు. అబ్దుల్ కలామ్ అనే ఆ బాలుడు తర్వాత పెరిగి పెద్దవాడై భారతదేశానికి రాష్ట్రపతి అయ్యాడు. తండ్రి నేర్పిన పాఠాన్ని పొల్లుపోకుండా పాటించినందువల్ల రాష్ట్రపతి భవన్‌ను వీడి వచ్చే సమయానికి ఆయన వద్ద ఉన్నవి కేవలం రెండు చిన్న సూట్‌కేసులలో పట్టే దుస్తులు. తన సొంత బంధువులు రాష్ట్రపతి భవన్‌కు వస్తే వారి ఆతిథ్యానికి ఎంతయ్యిందో లెక్కవేసి అక్షరాలా 3,52,000 రూపాయలు చెల్లించిన ఆ ఉన్నతుడు నేడు జాతి గౌరవం అందుకుంటున్నాడు. తండ్రి పాఠాలు సరిగా చేరితే పిల్లలు ఇలా ఉంటారు. ఐ.ఐ.టి.లో టాపర్‌గా వచ్చిన విద్యార్థిని ‘నీకు ర్యాంక్ రావడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంత?’ అనడిగితే ‘చాలా ఉంది. నాన్న నన్ను విద్యార్థిలా పెంచాడు... అమ్మ కొడుకులా పెంచింది.. రెండూ మేలు చేశాయి’ అన్నాడు. ఇల్లు అనే పాఠశాలలో తొలి ఉపాధ్యా యుడు తండ్రి. లాలనతో నిండిన తల్లి పాఠాలతో పాటు చూపులతోనే దండించగల తండ్రి పాఠాలు ఉంటేనే బాల్య, కౌమార సమయాల్లో లోకరీతులకు కొట్టుకుపోని విలువలను పాదుకొల్పవచ్చు. తండ్రి పిల్లల క్షేమం కోరతాడు, భవిష్యత్తుకై ఆరాటపడతాడు, అందుకై ఆర్థిక

# తొలి ఉపాధ్యాయుడు



వనరుల కోసం రేయింబవళ్లు కష్టపడతాడు. నిజమే. కాని ఈ క్రమంలో అతడు తన ‘టీచరు పోస్టు’ను, బోధనా బాధ్యతను విస్మరించజాలడు. ‘నా పిల్లలకు ఏమి ఇస్తున్నాను’ అనే తపనలో ‘ఏమి’ అనే ప్రశ్నకు జవాబు ఆర్థికమే కానక్కర లేదు. వాత్సల్యమే కానక్కర్లేదు. వారసత్వమే కానక్కర్లేదు. నేర్పవలసిన పాఠాలు ఉంటాయి, ఇంట్లోని ఈ కొడుకు/కూతురు సమాజంలో పౌరులవుతారు. ఎలాంటి పౌరులవుతారనే స్పృహ ప్రతి తండ్రికీ ముఖ్యం. ‘ఇలా పెంచి వదిలారా’ అనే మాట ఎందుకు రావాలి? చైనాలో ‘యెన్ చువాన్ షెన్ జియెవ్’ అనే సంప్రదాయం ఉంది. తండ్రి తన చర్యలు, ప్రవర్తన, పాటించే విలువల ద్వారా పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాలని దాని అర్థం. ‘నువ్వు ఏమిటో అదే నీ పిల్లలు’ అని తాత్పర్యం. ప్రతి ఆఫ్రికా తండ్రి పిల్లలకు బోధించే తొలిమాట ‘నీ పై నువ్వు ఆధారపడు’ అని. ప్రాదేశిక, సామాజిక, రాజకీయ కారణాల రీత్యా తండ్రులు చెప్పాల్సిన పాఠాలు స్వల్ప తేడాతో ఉంటాయిగానీ అన్నింటి అంతిమ లక్ష్యం విలువలతో కూడిన వ్యక్తిత్వమే. ఈ సిలబస్‌ను తండ్రులు పక్కనో గట్టునో పెట్టడం, సిలబస్ పూర్తి చేయడానికి సమయం లేదని వంక చెప్పడం ఒక సంగతి. అసలు సిలబసే లేదనుకోవడం మరో సంగతి. సెప్టెంబర్ 5%-%‘టీచర్స్ డే’ అంటే అందరూ బడిలో ఉండే టీచర్స్ వైపు చూస్తారు. ఈ టీచర్స్ డే నాడు ఇంట్లోని తొలి ఉపాధ్యాయుడికి మొదటి శుభాకాంక్షలు చెప్పాలి. పిల్లలు ఆశీస్సులు తీసుకోవాలి. వారి సమగ్ర వ్యక్తిత్వాన్ని బేరీజు వేస్తూ ప్రతి తండ్రి తనకు తాను మార్కులు వేసుకోవాలి. ర్యాంకులు అక్కర్లేదు. పాసైతే చాలు. హ్యాపీ టీచర్స్ డే.

# చేనేత బతుకులకు అక్షరాల చేయూత


చేనేత ఒక కులవృత్తి అయినా అందులో గొప్ప కళాత్మకత ఇమిడి ఉంది. బట్ట నేయడం ఓ శ్రమ కార్యమైతే, రకరకాల రంగులతో దానికి కంటికింపైన, ఆకర్షణీయమైన రూపం ఇవ్వడం ఓ అద్భుత ప్రక్రియ. ఆ కళాకారులే పద్మశాలీలు. వివిధ సందర్భాల్లో, వాడుకల్లో అవసరమైన వస్త్రాన్ని మనిషికి అందించి సమాజానికి బట్ట కట్టే సభ్యతను నేర్పారు. నేతపని, అమ్మకం వారి బతుకు తెరువు. పొద్దు పొడిచింది మొదలు గూకేదాకా వాకిట్లో, అరుగు మీద, మగ్గంపై.. దారం నుండి బట్ట తయారయ్యే దాకా వారి కాళ్లు చేతులు ఆడుతూనే ఉంటాయి. బట్టనే వారి పొట్టకు భరోసా. అయితే మరమగ్గాలు వచ్చి పద్మశాలీల వృత్తిని, కళను భారీ పరిశ్రమగా మార్చాయి. యంత్రాల వేగానికి వేగలేక చేనేత మగ్గాలు చతికిలబడ్డాయి. వృత్తిని నమ్ముకున్న పద్మశాలీలు ఆదాయం తగ్గి అప్పుల పాలై ఆత్మాహుతికి పాల్పడుతున్నారు.

ఆత్మహత్య తర్వాత!పద్మశాలీల బతుకులు తెలపాలని..

దేశంలో రైతుల తర్వాత అంతటి దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటోంది వీరే. వారి కష్టాలు సాటి ప్రజలకు, ప్రభుత్వాలకు, ఆలోచనాపరులకు తెలియాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆ పనిని కవి, సీనియర్ జర్నలిస్టు కోడం పవన్ కుమార్ తన భుజాలపై వేసుకున్నారు. చేనేత నేపథ్యమేమిటి, పద్మశాలీల బతుకులు ఎలా ఉన్నాయి, వారికి ప్రభుత్వ సహాయం, పథకాలు, నిధులు ఎంత మేరకు చేరుతున్నాయి అనే వివరాలు అందరికి తెలపాలనే సంకల్పంతో ఆయన ఎన్నో వ్యాసాలు రాశారు. చేనేత శ్రామికులకు సంబంధించిన ప్రతి విషయానికి వెంటనే స్పందిస్తూ దాని పూర్వాపరాలతో ఆయన రచనలు చేశారు. గత పదేళ్ల కాలంలో పవన్ కుమార్ రాసిన వ్యాసాలు ‘చెమటపోగుల కళనేత’ అనే పేరుతో పుస్తకంగా వచ్చాయి.

### ప్రపంచ పర్యాటక ప్రాంతంగా పోచంపల్లి

చేనేత పరిశ్రమకు చెందిన ఎన్నో సంగతులు ఈ వ్యాసాల్లో చూడవచ్చు. చీరల పేర్లు, వాటి విశేషాలు, అవి తయారయ్యే ప్రదేశాలు.. ఇలా ఎన్నో విషయాలను రచయిత ఎంతో వివరంగా మనకు పరిచయం చేశారు. పోచంపల్లిలో లేత, ముదురు రంగుల్లో తయారయ్యే ఇక్కత్ చీరల ‘టై అండ్ డై’ విధానాన్ని ఎంతో చక్కగా విపులీకరించారు. నిత్యం మగ్గాల సవ్వడితో పొద్దు గడిపే పోచంపల్లి తన నేత నైపుణ్యంతో ప్రపంచ పర్యాటక ప్రాంతంగా మారింది. భారతీయులే కాకుండా వివిధ దేశాలకు చెందిన టెక్స్ టైల్, ఫ్యాషన్



డిజైనర్లు ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. ఇంత ప్రాధాన్యత గల కళ కూడా యంత్రాల కోరల్లో చిక్కి నష్టపోతోంది. శ్రామికులు రోజుకు ఒక్క చీరను తయారు చేస్తే మర మగ్గాలు రోజుకు ఏడు చీరలు ఉత్పత్తి చేయడంతో ఘనమైన ఇక్కత్ దిక్కత్ లో పడింది. నకిలీ ఇక్కత్ తయారీ చట్ట రీత్యా నేరమైనా మిల్లుల ప్రమేయాన్ని నిలువరించే చర్యలేవి ప్రభుత్వం తరపున జరగడం లేదని రచయిత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భువనగిరి జిల్లాలోని పుట్టపాక గ్రామంలో ప్రకృతి రంగులతో తయారయ్యే ‘తెలియా రుమాల్’ పట్టు చీరల గురించి, వాటికి లభిస్తున్న జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు విశేషాలు ఓ వ్యాసంలో పొందుపరచారు.

### దళిత అనుభవానికి కవితా స్వర సమన్వయం

### ఊరి పేరే బ్రాండ్‌గా మారి...

రెండు తెలుగు రాష్ట్రాల్లో వస్త్ర ఉత్పత్తి ద్వారా ప్రఖ్యాతిగాంచిన ఊర్లను ఉటంకిస్తూ వాటి నిర్మాణ పద్ధతులను వివరించారు. గద్వాల, ఉప్పాడ, వెంకటగిరి.. ఇలా తమ ఊరి పేరునే బ్రాండ్‌గా మార్చి ప్రత్యేకమైన చీరలను తయారుచేయడం మామూలు విషయం కాదు. ఏ ఊరి వస్త్ర విశేషాలు ఆ ఊరి సొంతమే. ఊరి పేరుతోనే అమ్మకాలు సాగుతాయి. ఒక నేత విధానాన్ని ఈ స్థాయికి తేవడం వెనుకాల ఎంతో కృషి, శ్రమ ఉంటుంది. అయితే అవే చీరల బట్టను, డిజైన్లను కాపీ కొట్టి భారీ ఎత్తున మిల్లుల్లో తయారు చేసి తక్కువ నాణ్యత, తక్కువ ధరలకు అవే పేర్లతో అమ్మడం వల్ల అసలు చేనేత కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని రచయిత బాధ వ్యక్తం చేశారు. వలసలకు మారుపేరైన పాలమూరు జిల్లాలోని గద్వాల, కొత్తకోట, నారాయణపేట పట్టణాలు పట్టు, జారీ, నూలు చీరలకు ప్రసిద్ధి కావడం విశేషం. వందేళ్ల క్రితం గద్వాల సంస్థానాధిపతి నేతపనివారిని బెనారస్ పంపించి శిక్షణ ఇప్పించారట. దాని ఫలితంగా కరువు సీమలో వస్త్ర పరిశ్రమ కళకళలాడుతోందని రచయిత పేర్కొన్నారు.

తల్లి బాధకు పరిష్కారం ఆసు యంత్రం

చేనేతను కాపాడేందుకు కృషి చేసిన మహనీయుల ప్రస్తావన కూడా ఈ వ్యాసాల్లో ఉంది. కులవృత్తిలో బతుకుతున్న పద్మశాలీల బాగు కోసం కృషి చేసిన గుంటుక నర్సయ్య పంతులు, ప్రగడ కోటయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ లపై ప్రత్యేక వ్యాసాలున్నాయి. చేనేత వృత్తి జీవనాధారంగా బతుకున్నవారిపై వివిధ భాషల్లో వచ్చిన సినిమాల గురించి కూడా ప్రస్తావించారు. సుస్మన్, మల్లేశం, సిల్క్ మరియానో, కోయిలమ్మ కూసింది, సూయి దాగా, కంజీవరం సినిమాలు చేనేత నేపథ్యంలో వచ్చాయని పేర్కొన్నారు. ఆసు పోస్తున్న తల్లి భుజాల నొప్పిని చూసి తల్లడిల్లిన చింతకింది మల్లేశం స్వయం కృషితో ఆసు యంత్రాన్ని తయారుచేశారు. ఆయన ఆవిష్కరణను గుర్తించిన ప్రభుత్వం మల్లేశంను పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. చేనేతలో తమ కళాత్మక సృష్టికి గౌరవంగా పద్మశ్రీ అందుకున్న గజం అంజయ్య, గజం గోవర్ధన్‌ల విశేషాలు కూడా ఇందులో ఉన్నాయి.

### ఆకలి చావులకు అడ్రెస్‌గా..

ఇంత ఘనత, కళాత్మకత ఉన్న వృత్తి ఆకలి చావులకు అడ్రస్‌గా మారడం విషాదకరం. అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన మన వస్త్ర సౌందర్యాలు వాటి సృష్టికర్తలకు తిండి పెట్టలేక పోతున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యం, పథకాల వైఫల్యం, దళారీల పెత్తనం మధ్యన నేతన్న నలిగిపోతున్నాడని రచయిత పవన్ కుమార్ చాలా సందర్భాల్లో పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయుడైన రచయిత ఈ వ్యాసాల ద్వారా చేనేతలోని అన్ని కోణాలను ఆవిష్కరించారు.

# మల్లావఝ్ఝల సదాశివుడి దళిత నేత్రం

సెప్టెంబర్ 2న మల్లావఝ్ఝల సదాశివుడి జయంతి సందర్భంగా

‘నా అంతరంగపు ఆకాశం నిండా శ్రావణార్ద్ర మేఘ పంక్తిలా సానుభూతి నిండుకుంటుంది’ అంటాడు మల్లావఝ్ఝల సదాశివుడు. కవి హృదయం వానకాలం మబ్బులా, కవి కలం వజ్రాయుధంలా ఉండాలి. చిత్త ద్రవీభవన స్థితి నుంచే నిజమైన సృజన మొలకెత్తుతుంది. అప్పుడే కవి నిత్య స్పందనాస్పద హృదయుడై గొప్ప కవిత్వాన్ని వాగ్దానం చేస్తాడు. పీడిత జనుల మూకీభాష్పాలకు గొంతునిచ్చి వేదనాభరిత జీవితాలను ఊరడిస్తాడు. విషాదాల నిశీథుల్లో అక్షర ఉషోదయమై ప్రభాసిస్తాడు. ‘పర్జన్యం గుండె పితికి అగ్నికీలలనూ, వరుణ ధారలనూ అస్త్రాలుగా తెచ్చింది నేన నా ఆగ్నేయా అస్త్రం పరాన్నభుక్కుల్ని దహించివేస్తుంది నా వరుణ ధార పగర చితాభస్మ రాసుల్ని కడిగివేస్తుంది’ అని తన కవితా ఎజెండాను ప్రకటించి, ఈ ఎరుకతోనే నిత్యం ప్రయాణించిన ప్రజాకవి మల్లవఝ్ఝల సదాశివుడు. కోల్ బెల్ట్ ప్రాంతంలో కోటిగొంతుల విప్లవ సైరన్‌లా, గౌతమీ తీరంలో కవన గోదావరిలా ప్రతిధ్వనించాడు. వేన వేల మెగావాట్ల విద్యుత్ శక్తిని కవిత్వంలో దట్టించి సామాజిక విముక్తి గీతాలను ఆలపించాడు. ‘తలాపున పారుతుంది గోదారి నీ చేను నీ చెలుక ఎడారి’ అంటూ తెలంగాణ ప్రజల జల దుఃఖాన్ని ‘ఏమున్నదక్కో! ఏమున్నదక్క! ముల్లె సదురుకున్న, ఎల్లి పోతావున్న ఈ ఊళ్లో నాకింక ఏమున్నదక్కో’ అంటూ వలస బతుకుల వలపోతను గానం చేశాడు.‘ఇది నా తెలంగాణ మణులు దొంగిలించబడ్డ మాణిక్య వీణ’ అంటూ భంగపడిన నేల ఆర్తిని అక్షరాలా వినిపించాడు ‘నా బీజాక్షరాలు ఓం హ్రీం క్లీం కాదు కొంరం భీం’ అంటూ ప్రజా పోరాటాల కేంద్రంగా ప్రత్యామ్నాయ ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని కలిగించాడు. సదాశివుడి జీవన సాహిత్య ప్రస్థానం గురించి పి చంద్ ‘తలాపున పారే పాట’ 2018 పేరుతో పుస్తకం వెలువడేవరకు ఈ కవి సాహిత్యం గురించి అంతగా ఎవరికీ పరిచయం లేదు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మురుమూర్ గ్రామంలో వెంకటకిష్టయ్య, లక్ష్మీనరసమ్మ దంపతులకు 1945, సెప్టెంబర్ 2న సదాశివుడు జన్మించాడు. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన సదాశివుడు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించాడు. వర్గ కుల సమాజంలో కండ్ల ముందు రగులుతున్న అన్యాయాలను, అక్రమాలను సహించలేక, ఆగ్రహ భార్గవుడై అరణ్యవాసం చేసి, మళ్లీ జనజీవన స్రవంతిలో కలిసిపోయాడు. కారాగార నిర్బంధాలను లెక్కచేయకుండా, రాజ్యం సాగించే దౌర్జన్యానికి వ్యతిరేకంగా కలబడి నిలబడి పోరుచేశాడు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిబద్ధుడైన కార్యకర్తలా సదాశివుడు ప్రత్యేక రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పరిశ్రమించాడు. ప్రజా




నాయకుడిగా, గాయకుడిగా సదాశివుడు ముందుకుసాగాడు. దళిత ఆత్మగౌరవ పోరాటాల నేపథ్యంలో అస్తిత్వ ఉద్యమాల జాడలో కులవివక్షకు వ్యతిరేకంగా తన గ్రామ పరిసర ప్రాంతాల్లోని మాల మాదిగలను చైతన్యపరిచాడు. వారికి దేవాలయ ప్రవేశం కల్పించాలని నిరాహార దీక్ష చేసి, నిష్టాగరిష్టులైన పండితుల ఆగ్రహానికి గురయ్యాడు. బ్రాహ్మణ కులం నుంచి బహిష్కరిస్తామని బెదిరించినా భయపడకుండా కుల నిర్మూలనా ధ్యేయంతో వెలివాడల విముక్తి దిశగా సదాశివుడు తన కార్యాచరణను మలుచుకున్నాడు. అప్పు చేసి మరీ గోదావరిఖనిలో దళిత సాహిత్య సదస్సులు నిర్వహించాడు. విప్లవ, స్త్రీవాద, దళిత, తెలంగాణ ఉద్యమాల ఆశయాల పథంలో సదాశివుడు ప్రభావశీలమైన ప్రజా సాహిత్యాన్ని సృష్టించాడు. ‘ఎర్రకుంకుమ’ పాటల సంకలనం 2003 ‘సైరన్’ వచన కవితా సంపుటి 2005లో వెలువరించి విప్లవకవిగా మన్ననలను అందుకున్నాడు. రాశిలో తక్కువైనప్పటికీ వాసిలో మిగతా విప్లవ కవులకు తీసిపోని విధంగా శక్తివంతమైన కవిత్వం రాశాడు. స్వాతంత్ర్య పోరాటం తీవ్రతరమైనప్పుడు పుట్టిన సదాశివుడు, మలిదశ తెలంగాణ పోరాటం బలోపేతమవుతున్న సందర్భంలో 2005 నవంబర్ 25న కన్నుమూశాడు. సదాశివుడి కవిత్వంలో విప్లవ స్పృహతో పాటు దళిత సాహిత్య స్ఫూర్తి కనిపిస్తుంది. దళిత కవిత్వంలోని భావతీవ్రత ఈ కవి కవిత్వంలో వ్యక్తం కావడం విశేషంగా భావించవచ్చు. దళిత సంఘీభావ సాహిత్య దృష్టితో సదాశివుడి కవిత్వాన్ని విశ్లేషించవలసిన అవసరమున్నది. కులాధిపత్యం, మతాహంకారం వల్ల సంభవించే సామాజిక ప్రమాదాల గురించి తన కవిత్వంలో సదాశివుడు ప్రగాఢంగా విశ్లేషించాడు. ‘నాలుగు తలల హైందవ నాగరాజు నీడలో/ వెలివేతల తలతీతల మతోన్మాద క్రీడలో నా జాతి నలిగి నలిగి నెత్తురోడుతుంది (రాం రాం)’ అంటూ దళిత అస్తిత్వ సంఘర్షణను అక్షరబద్ధం చేశాడు. ‘శివ కేశవుల పేరుతో ప్రాణ దీపాలార్పిందని, బౌద్ధా రామాలను కూల్చిందని, ప్రార్థనా మందిరాల గుండెల్లో పలుగూ పారా దించిందని, నెలవంకను నెత్తుటేర్లలో ముంచిదని’ నాటి నుంచి నేటివరకు చారిత్రాత్మకంగా మతం రగిలిస్తున్న హింసాకాండను ఈ కవి తేటతెల్లం చేశాడు. ‘శంబూకుడి తలలకూ/ ఏకలవ్యుడి వేళ్ళకూ మరిగి మృగత్వమై విస్తరిస్తుందని, మతమా! నీకు నాకూ కుదరదు రాం రాం’ అంటూ మత దురహంకారాన్ని హెచ్చరించాడు. మతం జనహితం కావాలని సదాశివుడు అభిలషించాడు. ప్రగతి గురించి తెలుసుకోకుండా జాతికి పట్టిన దుమ్ము దులుపుకోకుండా ‘వంచకులందరూ పంచములని’ ముద్ర వేశారని కవి ఆక్షేపించాడు. దళితుల్లో వెల్లువెత్తుతున్న ప్రతిఘటనాత్మక చైతన్యాన్ని కూడా సదాశివుడు సమర్థవంతంగా కవిత్వీకరించాడు. తమ అసమాన శ్రమైక జీవనంతో సమాజానికి సంపదలు చేకూర్చిపెట్టే అణగారినవర్గాలే దేశ మాతలు, దేశ పితలని, నాగరికతను, సంస్కృతిని నిర్మించిన దళిత బహుజనులే దేశానికి ఊపిరి అని సదాశివుడు సమున్నతంగా చాటిచెప్పాడు. దండోరా ఉద్యమ నేపథ్యంలో మాదిగల నిరంతర శ్రమతత్వాన్ని వారిపై సాగుతున్న అణచివేత వైఖరిని ‘ఎన్నాళ్లు ఈ వెలివేత ఎన్నాళ్లు వలపోత’ అనే పాటలో చిత్రించాడు. ‘జాంబవీయ తాత్విక ధార అందించిన వారసత్వం/ వెలిగించిన మానవత్వం మనువాద బలిపీఠానికి ఎన్నాళ్లు బలికావాలని?’ సదాశివుడు ప్రశ్నించాడు. ‘గిరిజన గూడేనికి తపోభంగం చేశారో ఖబర్దార్’ / అడవి బిడ్డల హక్కులను కాలరాస్తున్న పాలకవర్గాల వైఖరిని కార్పొరేట్ శక్తుల కపట వ్యూహాలను ధిక్కరించాడు. ‘రెక్కతెగిన ఎర్ర పావురం’ వామపక్ష వాదుల పరిమితులను తెలియజేశాడు. ‘మన అరుణారుణ మాగాణపు వరికంకి /చీడపీడలకు చిక్కి నేలకొరిగిందని’ తాను ఎదిగివచ్చిన రాజకీయాలను నిజాయితీగా విమర్శించాడు. ‘బుల్డోజర్ పాదాలు ప్రొక్లెయినర్ హస్తాలు మనిషికి మెలుచుకొస్తున్నాయని, ముక్కోటి జీవరాసుల చుట్టరికాన్ని తుత్తునియలు చేస్తున్నాడని పర్యావరణ సోయితో సదాశివుడు ఆరోపించాడు. వస్తు రూపాలను అనుసరించి తన కవిత్వంలో సదాశివుడు ఔచితీమంతమైన భాషను ప్రయోగించాడు. ‘రుణగ్రస్థ క్షుదాక్షుభిత గాత్రులు’, ‘చలత్ చమూతరంగాలు’, ‘నగ్న భగ్న భయోద్విగ్న సంస్కృతి’, ‘కవన కేదారాలు’, ‘జ్వలితకృపాణాలు’, ‘కరాళ నర్తనశాల’ లాంటి సంస్కృత సమాసబంధురమైన పద బంధాలను వచన కవిత్వంలో అక్కడక్కడా ప్రయోగించినా సదాశివుడు పాటల్లో మాత్రం సామాన్య జన వ్యవహారానికి పెద్దపీట వేశాడు. అచ్చతెలుగు, తెలంగాణ నుడికారాలతో, పలుకుబడులతో, తన పాటలకు కొత్త వన్నెలద్దాడు. మల్లావఝ్ఝల సదాశివుడి కవిత్వం ఈ కాలానికి అవసరమైన తాత్త్విక ఉత్తేజాన్ని అందిస్తుంది.

## ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ సుజావుగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్

అనంతపురం రూరల్ లోని చియ్యేడు గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్..



అనంతపురం,: అనంతపురం రూరల్ మండలంలోని చియ్యేడు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పలు వివరాలను ఆరా తీశారు. సచివాలయ ఉద్యోగులు ప్రతినెలా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను పంపిణీ చేస్తున్నారా, ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ డబ్బు సరిపోతుందా, మీకు ఉపయోగపడుతోందా, ఎందుకు ఉపయోగించుకుంటున్నారు, ఇందులో పొదుపు ఏమైనా చేస్తున్నారా అంటూ పలు వివరాలు జిల్లా కలెక్టర్ అడిగారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం చేయగలుగుతామా అంటూ జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ సుజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాలన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం 2,80,471 పెన్షన్లు ఉన్నాయని, పెన్షన్ల కోసం 123 కోట్ల 86 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పెన్షన్లను పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం అందించిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.గంగాధర్ రెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ సలీం బాషా, ఎంపిడిఓ దివాకర్, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్రంగా గ్రామీణాభివృద్ధికి చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్




అనంతపురం: సమగ్రంగా గ్రామీణాభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం రూరల్ మండలంలోని చియ్యేడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 2.30 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గోకులం షెడ్ (పశువుల షెడ్) ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. లబ్ధిదారురాలు సావిత్రి ఆర్.భాస్కర్ రెడ్డితో మాట్లాడుతూ మీకు ఎన్ని పశువులు ఉన్నాయి, ఎంత ఆదాయం వస్తోంది, షెడ్ కట్టడానికి ఎన్ని రోజులు పట్టిందని అడగగా, మాకు 8 ఆవులు ఉన్నాయని, లీటరు పాలుకు 39 రూపాయలు వస్తోందని, గోకులం షెడ్ ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారురాలు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అనంతరం అక్కడే కంపోస్ట్ పిట్ కు భూమి పూజ చేశారు. తదనంతరం గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. మొక్కలను పెంచి పెద్ద చేసేలా సంరక్షించాలని షెడ్ మిత్రలకు సూచించారు. ఎస్డబ్ల్యూపిసి కేంద్రంలో విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, నీటి సౌకర్యం కల్పించాలని, వర్మీ కంపోస్ట్ అమ్మకాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్కడే నాడప్ ఫిట్స్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆ తరువాత ఎండోమెంట్ భూమిని పరిశీలించి అక్కడ నీరు నింపేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు సేవా కేంద్రం వద్ద ఉపాధి హామీ కింద 35 వేల రూపాయలతో నిర్మించిన పశువుల నీటి తొట్టెను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆ తర్వాత అక్కడే 75 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆశయాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ కింద అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛత పెంపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.గంగాధర్ రెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ సలీం బాషా, తహసీల్దార్ మోహన్ కుమార్, ఎంపిడిఓ దివాకర్, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చు చూడటం లేదు

మెరుగైన వైద్య సేవలతో పాటు..సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తోంది

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

5మందికి రూ.2.76లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత



అనంతపురం : ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చులు చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్దిదారులకు ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన 5మందికి 2లక్షల, 76వేల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి.. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు. కష్ట సమయంలో తమకు సాయం అందించినందుకు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరకీ మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎక్కడైనా ఆరోగ్య శ్రీ వర్తించని పక్షంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో ఎంతో మందికి ఈ సాయం అందిందన్నారు. అడిగిన వెంటనే స్పందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపారు...

# గత ప్రభుత్వానిది "చెత్త" పరిపాలన

- నెల్లూరులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ
- మైపాడు గేట్ సెంటర్ స్మార్ట్ స్ట్రీట్ లో ఏర్పాటు చేసిన కంటైనర్ల పరిశీలన
- బోడి గాడి తోటలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్క్ పనులు సందర్శన
- గత ప్రభుత్వ చెత్త పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు
- చెత్తపై కూడా పన్నులు వేసి వసూలు చేసి 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లారంటూ ఎద్దేవా
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే 78 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేసాం.. అక్టోబర్ రెండవ తేదీకి చెత్తనంతా తొలగిస్తాం
- నెల్లూరు సిటీ అభివృద్ధికి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా
- మరో మూడు నెలల్లో సిటీలోని పార్కు పనులన్నీ పూర్తి చేస్తామన్న మంత్రి నారాయణ



నెల్లూరు : ప్రజా అవసరాలను గుర్తించలేక, చేతగాని పరిపాలన చేసి, ఆఖరికి చెత్తపై కూడా పన్ను విధించిన చెత్త పాలన గత ప్రభుత్వానిదని రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ లో స్మార్ట్ స్ట్రీట్ కంటైనర్ల ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి నారాయణ పరిశీలించారు.. యుద్ధ ప్రాతిపదికన పదిరోజుల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు.. అనంతరం బోడిగాడితోటలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పార్కు పనులను మంత్రి ఆకస్మికంగా పరిశీలించారు.. పార్కు డిజైన్ ను మంత్రికి అధికారులు చూపించారు.. మూడు నెలల్లో పార్కు పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు..ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రజావసరాలను గుర్తించలేదని.. చెత్త పరిపాలన సాగించిందన్నారు.. అరాచకంగా వ్యవవహరించిందని.. 85 లక్షల టన్నుల చెత్తను రాష్ట్రానికి వదిలి వెళ్ళిందన్నారు.. చెత్తపన్ను వసూలు చేసి చెత్త తొలగించటం మరిచిపోయిందని.. అక్టోబర్ రెండో తేదీకల్లా చెత్తను తొలగించాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని మంత్రి నారాయణ తెలిపారు. ఐతే ఇప్పటికే 78 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేసామన్నారు.. ప్రజావసరాలకి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని.. అందరూ తమ ప్రాంతంలో మంచి పార్కు కావాలని కోరుకొంటున్నారన్నారు.. అమరావతి రాజధానిలో గ్రీన్ అండ్ బ్లూకి 30 శాతం ప్రభుత్వం కేటాయించిందన్నారు.. పేదలు నివసించే బోడిగాడి తోటలో అన్నిహంగులతో పార్కును సిద్ధం చేస్తున్నామన్నారు. పార్కులో కమ్యూనిటీ హాల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.. డిసెంబర్ కల్లా పార్కు పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని.. పార్కు అభివృద్ధికి ముందుకొచ్చిన బాలాజీ సింగ్ కి అభినందనలు తెలియజేసారు.. నెల్లూరు సిటీలో హామీలను మించి అభివృద్ధి చేసి చూపిస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, ఇంజినీరింగ్ విభాగాధికారులు, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, డివిజన్ ప్రెసిడెంట్ గంగాధర్, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు .

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు...

విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

డివిజన్, మండల పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా ఉదయం 9 గంటలకు హాజరై అర్జీలు స్వీకరించి గడువులోపు పరిష్కరించాలి..

జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్, వి.ఐఏఎస్

పిజిఆర్ఎస్ కార్యక్రమానికి అందిన వినతులు 390



అనంతపురం, : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలపై నిర్లక్ష్యం తగదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని, ఈపీటీఎస్, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల డేటా అప్లోడ్ త్వరితగతిన చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, వి. ఐఏఎస్ హెచ్చరించారు .సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ లతో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అంతకుముందు వివిధ అంశాలపై జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. మండల స్థాయిలో పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్య ధోరణితో జిల్లా కేంద్రానికి అర్జీదారులు వస్తున్నారని అన్నారు. అలాగే తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎక్కువగా మండల స్థాయి అధికారులు గైర్హాజరు అవుతున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఇకపై ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చాలా వరకు సమస్యలు మండల స్థాయి నుండే వస్తున్నాయని, అందువలన అక్కడే పరిష్కార మార్గాలు చూపి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు ఫిర్యాదుదారులు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మాట్లాడి అర్జీలకు సంబంధించి ఖచ్చితంగా రసీదులు అందజేయాలని ఆదేశించారు. మండల, డివిజన్ స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులందరూ తప్పనిసరిగా ప్రతి సోమవారం పాల్గొనాలని, అలా జరగని పక్షంలో గైర్హాజరయిన శాఖల అధికారులపై ప్రభుత్వ నిబంధనల మేరకు శాఖపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి తాను ఇప్పటినుండి ప్రత్యేక దృష్టిని సారిస్తానని, ఎక్కడైనా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించినట్లు గుర్తిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా అర్జీదారులు సంతృప్తి చెందేలా సత్వరమే సమస్యలను పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. మరీముఖ్యంగా ఏజెంట్ స్పేస్ (ఈపిటిఎస్)నందు డాక్యుమెంట్లను త్వరగతిన అప్లోడ్ చేయాలని, ఇందులో కూడా చాలామంది జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించినవి సక్రమంగా అప్లోడ్ చేయలేదని, అలాగే కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్లను కూడా జాగ్రత్తగా నాణ్యతగా వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, పెన్షన్ల మంజూరు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 390 దాకా అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మలోలా, ఎఫ్ఎస్ఓ రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, మల్లికార్జునుడు,

## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు.

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్




పుట్టపర్తి ,: తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో పాటు , డిఆర్వో విజయ సారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..(1)కనగాలపల్లి మండలం, పాత పాళ్యం గ్రామానికి చెందిన జి.లక్ష్మీదేవి గ్రామంలో సర్వే నెం. 140-3లో 4 ఎకరాల భూమికి పట్టాదారు పసుపుస్తకం కలిగి ఉన్నానని, ఆన్లైన్ వెబ్ ల్యాండ్ లో త పేరు కనబడలేదని తన పేరు నమోదు చేయాలని కోరియున్నారు.(2)పుట్టపర్తి కి చెందిన టి.రవి ప్రసాద్ తనకు ఎలాంటి ఆస్తులు లేవని ప్రభుత్వం నుండి భూమిని ఇప్పించాలని అభ్యర్తించారు(3)చిలమత్తూరు మండలం మధురేపల్లి గ్రామానికి చెందిన జి. వెంకటేసులు తన భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ రోజు కార్యక్రమంలో పుట్టపర్తి- 67, పెనుకొండ- 51, ధర్మవరం- 41,మరియు కదిరి- 15 అర్జీలు, మొత్తం 174 అర్జీలను స్వీకరించడం జరిగిందని తెలిపారు.

## ఉమ్మడి రాష్ట్రంపై ముఖ్యమంత్రి చంద్రబాబుది చెరగని ముద్ర

ఆయన పాలన దేశానికే ఆదర్శంగా నిలిచింది.. పరిటాల శ్రీరామ్

సీఎంగా చంద్రబాబు 30ఏళ్లు పూర్తైన సందర్భంగా సంబరాలు

ఆయన నడిచిన దారే.. మాలాంటి యువతకు మార్గదర్శనం.. శ్రీరామ్



ధర్మవరం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెరగని ముద్ర వేశారని.. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు సీఎంగా పదవి చేపట్టి 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో టీడీపీ నాయకుల సమక్షంలో శ్రీరామ్ కేక్ కట్ చేశారు. కంగ్రాట్స్ సీఎం సర్ అంటూ నాయకులు నినాదాలు చేశారు. ధర్మవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల తరుపున శ్రీరామ్ ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఒక సామాన్య రైతు బిడ్డగా పుట్టి.. విద్యార్థి దశ నుంచే పోరాటాలతో రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. రాజకీయాల్లో రాణించడం కష్టంగా ఉన్న ఆ రోజుల్లోనే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఒక రోల్ మోడల్ గా నిలిచారన్నారు. దీనికి ప్రధాన కారణం ఆయన ముందు చూపు, ఆలోచన పరిజ్ఞానం, రాజకీయ చతురతతో పాటు అభివృద్ధిపై ఆయనకున్న విజన్ అని శ్రీరామ్ అన్నారు. ఇన్నేళ్ల పాటు పార్టీ సమర్థవంతంగా నడపటంతో పాటు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారంటే రాష్ట్రంలో ఈ ఘనత భవిష్యత్ లో కూడా ఎవరికీ ఉండదన్నారు. ఆరోజు హైటెక్ సిటీ నుంచి నేటి అమరావతి, పీ4 వరకు ఆయన తీసుకున్న నిర్ణయాల్లో ప్రతిదీ సంచలనమేనన్నారు. విమర్శలు చేసిన నోళ్లు మూత పడేలా ఆయన పాలన సాగించి చూపించారన్నారు. ఆయన విద్యార్థి దశ నుంచి సాగించిన ప్రయాణం.. మా లాంటి యువతకు ఆదర్శం అన్నారు. ఆయన మరో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ముందుకు నడిపించే శక్తిని ఆ భగవంతుడు ఇవ్వాలని శ్రీరామ్ కోరుకున్నారు...

## ఆయన మంత్రి వర్గంలో పని చేయడం నా అదృష్టం

ముఖ్యమంత్రి చంద్రబాబుని చూసి ఎన్నో నేర్చుకున్నాం

ఆయన నాకు రాజకీయ గురువులాంటి వారు.. ఎమ్మెల్యే పరిటాల సునీత



సీఎంగా చంద్రబాబు 30ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు

చంద్రబాబు స్ఫూర్తితోనే రాప్తాడు అభివృద్ధి చేస్తున్నామన్న సునీత

రాప్తాడు : చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నేను ఐదేళ్ల పాటు మంత్రిగా పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి మూడు దశాబ్దాలైన సందర్భంగా ఆమె అనంతపురంలో సంబరాలు చేసుకున్నారు. తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తైందని.. తెలుగు నేలపై 4 సార్లు సీఎంగా పనిచేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇది రానున్న రోజుల్లో ఎవరూ సాధించలేని ఘనత అన్నారు. తన జీవితంలో ఎన్నో సంక్షేభాలు, అవరోధాలు ఎదుర్కొని నిలబడ్డారని.. పార్టీ కూడా ఎన్నో సంక్షోభాలు చూసినా ఆయన చాణిక్యతతో మళ్లీ విజయాల్ని అందించారన్నారు.. హైదరాబాద్ లాంటి మహానగరానికి అంత కీర్తి ఉందంటే అది చంద్రబాబు ఘనతేనన్నారు. ఆరోజు హైటెక్ సిటి నిర్మించకపోయి ఉంటే.. హైదరాబాద్ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. మొదటి నుంచి యువత కొత్త మార్గంలో వెళ్లేలా చూస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. చిన్నపిల్లాడి దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ చంద్రబాబే స్ఫూర్తిగా ఉంటారన్నారు. టెక్నాలజీతో ఏమైనా సాధించవచ్చని మొదటి నుంచి నమ్మారని.. ఇప్పుడు వ్యవసాయంలోకి కూడా టెక్నాలజీని తీసుకొచ్చి కొంత పుంతలు తొక్కిస్తున్నారన్నారు. ఆ రోజు డ్రిప్పు, స్ప్రింక్లర్లను రాష్ట్రానికి పరిచయం చేశారని.. ఇప్పుడు డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఇలా అనేక నిర్ణయాలు, అంశాలు ఆయన నుంచి స్ఫూర్తి పొందానన్నారు. తనను రాజకీయంగా ప్రోత్సహించిన ఆయన.. ఏ కష్టం వచ్చినా వెన్నంటే నిలిచారన్నారు. రాజకీయాల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు గురువు లాంటి వారని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## నలుగురికి సాయపడితేనే జీవితానికి ఆనందం

కన్ను తెరిస్తే జననం, కన్ను మూస్తే మరణం, ఈ రెండింటి మధ్యే మనిషి జీవితమని చాలా సందర్భాల్లో చెబుతుంటారు. రెప్పపాటులో ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, అనుకోని అనేక అవరోధాలతో పరిస్థితులు ఏ నిమిషానికి ఏమవుతాయో ఊహించలేం. అసలు ఇంటి నుంచి బయటికి వెళ్లి మనిషి తిరిగి వస్తారు అన్న నమ్మకం లేకుండాపోతుంది. సమాజానికి సాధ్యమైనంత చేయూత అందించగలిగితే జీవితానికి ఓ తృప్తి ఉంటుంది. రండి చలిద్దాం, స్పందిద్దాం సమాజానికి చేతనైన సాయమందిద్దాం. అయితే కొందరు చనిపోయే ముందు అవయవాలు దానం చేస్తే పునఃజన్మ ఉండదని నమ్ముతారు. అందుకు వారు ముందుకురారు. ఇలాంటి వారికి అవగాహన కల్పిస్తే దానాలు చేసే వారు పెరుగుతారు. మనవల్ల ఒకరికి మంచి జరుగుతుంది అంటే అందుకు తోచినంత సాయం చేయాలంటారు పెద్దలు. ఇంకా గ్రామాల్లో చాలామందికి అవయవదానం గురించి అవగాహన ఉండదు గ్రామాల్లో అవగాహన పెంచాలని భావిస్తున్నారు. జీవితం సాఫీగా సాగుతోంది. రాత్రికి రాత్రి ఊహించని విధంగా వరదలొచ్చాయి. ఆస్తులు కొట్టుకుపోయాయి. ఒక్కరోజులోనే జీవితం తలకిందులుగా మారింది. తాజాగా కురిసిన భారీ వర్షాలకు ఎందరో ఎంతో నష్టాన్ని అనుభవిస్తున్నారు. ఆనంద నిలయం వారిది. సంతోషాలకు కొదవలేదు. రోడ్డు ప్రమాదం రెప్పపాటులో రెండు ప్రాణాలను కబళించింది. వడ్డించిన విస్తరిలాంటి జీవితంలో దుఃఖం మిగిలింది. ఆదిలాబాద్ జిల్లాలో జరిగింది ఈ విషాద ఘటన. కళ్ల ద్వారా లోకాన్ని చూడాలి అనుకున్నారు : మరణశయ్యపై ఉంటూ అవసరమున్న వారికి అవయవాలు ప్రసాదించడమనేది ఓ మహాసేవా యజ్ఞమే. మరణించీ జీవించేందుకు ఉన్న మార్గం అవయవ దానం. మంచిర్యాల జిల్లాకు చెందిన సదానందం మరణించాడు. కుటుంబ పెద్ద దూరమైనా ఆయన కళ్లు ఈ లోకాన్ని చూడాలని ఆయన పిల్లలు అనుకున్నారు. అందుకు తండ్రి

# ఏపీ అభివృద్ధికి నిత్య దార్శనీకుడు
# ముఖ్యమంత్రి చంద్రబాబు

గతంలో హైటెక్ సిటీతో హైదరాబాద్ రూపురేఖలు ...

ఇప్పుడు అమరావతి రాజధాని,పోలవరం నిర్మాణం తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందడుగు

చంద్రబాబు తొలిసారి సీఎం అయి నేటికి 30 ఏళ్లు అయిన సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.



పుట్టపర్తి **సెప్టెంబర్ 01 నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మార్గదర్శకుడు దశాదిశా నిర్దేశకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి లు పేర్కొన్నారు. తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించి నేటితో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. 1995 సెప్టెంబర్ 1న తొలిసారిగా ఉమ్మడి ఏపీ సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేపట్టారు. తొలిసారి, రెండోసారి కలిపి 2004 మే 29 వరకు సీఎంగా.. 8 ఏళ్ల 8 నెలల 13 రోజులు సీఎంగా కొనసాగారు. మూడోసారి నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ 2014 జూన్ 8 నుంచి 2019 మే 29 వరకు సీఎంగా చంద్రబాబు పనిచేశారు. నాలుగోసారి 2024 జూన్ 12 నుంచి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా కొనసాగుతున్నారు. నేటివరకు మొత్తం 14 ఏళ్ల 11 నెలలు.. అంటే 5,442 రోజులు సీఎంగా చంద్రబాబు.. 15 ఏళ్ల కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన అధినేత చంద్రబాబు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైటెక్ సిటీ, సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డుతో.. హైదరాబాద్ రూపురేఖలను మార్చారని తెలిపారు. నాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీ.. నేడు అమరావతిలో క్వాంటం వ్యాలీకు చంద్రబాబు రూప కర్త అని అన్నారు. 2024లో చంద్రబాబు నాయుడు సీఎం కాగానే సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారనీ తెలిపారు. కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతి, పోలవరం నిర్మాణం, విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, అమరావతి, పోలవరం నిర్మాణం, విశాఖను ఆర్థిక, ఐటీ రాజధాని, రాయలసీమను పారిశ్రామిక కేంద్రంగా మార్చేందుకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. నేటికీ సీఎం పదవీ బాధ్యతలు చేపట్టి 30 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ముఖ్యమంత్రి చంద్రబాబు కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం....
# కాంగ్రెస్ నీచ రాజకీయాలు మానుకోవాలి!!

రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి %-% ధర్మవరం లో

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం.

"రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి" ‌।

ధర్మవరం బీజేపీ ఆగ్రహం

మోడీ తల్లి పై అనుచిత వ్యాఖ్యలు....

ధర్మవరంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

"కాంగ్రెస్ నీచ రాజకీయాలు

ప్రజలు సహించరు" ‌। బీజేపీ తీవ్ర హెచ్చరిక

"మోడీ తల్లి మహనీయురాలు కాంగ్రెస్ నేతల

దుర్భాషలపై దేశవ్యాప్తంగా నిరసనలు"

మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలపై ధర్మవరం

బీజేపీ మహిళా మోర్చా నిరసన.



ధర్మవరం రూరల్**సెప్టెంబర్ 01 నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** బీహార్‌లో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ఓటర్ అధికార్ యాత్ర సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు ఆయన తల్లి హీరాబెన్ మోడీ గురించి కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ దుర్వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరంలో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ స్థాయి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి బీజేపీ కార్యకర్తలు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.... "ప్రపంచం మొత్తం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని గౌరవిస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మాత్రం భారత రాజకీయాల్లో దూషణలు, దిక్కారాలు ప్రధాన మంత్రంగా పెట్టుకుని ప్రతికూల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారు. మోడీ తల్లిపై కాంగ్రెస్ నేతలు ఉపయోగించిన జుగుప్సాకరమైన భాష దేశ ప్రజలను అవమానించే చర్య. ఇది మహిళా సమాజం మొత్తాన్ని కించపరచడమే అని" అన్నారు. అలాగే, "మోడీ తల్లి హీరాబెన్ పేద కుటుంబంలో కష్టాలు, కఠిన శ్రమతో పిల్లలను పెంచి, విలువలతో తీర్చిదిద్దారు. అలాంటి మహనీయురాలిపై కాంగ్రెస్ నేతలు ఇలాంటి దుర్భాషలు ఉపయోగించడం కాంగ్రెస్ పార్టీ నీచ సంస్కృతికి నిదర్శనం. ఇది భారతీయ సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలపై మచ్చ వేసే చర్య.



కాంగ్రెస్ పార్టీ ఈ ఘటనపై వెంటనే ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలి. లేకపోతే దేశ వ్యాప్తంగా నిరసనల తుఫాన్‌ను ఎదుర్కొక తప్పదని" వారు హెచ్చరించారు. ఓటర్ అధికార్ యాత్ర పేరుతో రాహుల్ గాంధీ చేస్తున్నది అసలు ప్రజా ప్రయోజనాల కోసం కాదని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు కొనసాగించేందుకు చొరబాటుదారుల రక్షణ యాత్ర చేస్తున్నారని బీజేపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓబులేసు, తలమర్ల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర తాడిమర్రి అధ్యక్షులు దేవర రాము, జిల్లా కార్యదర్శి డోలా రాజా రెడ్డి, పోతుకుంట రాజు, భారతి, గుండా పుల్లయ్య, గిర్రాజు నగేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కుంచపు నారప్ప, జూటూరు వెంకటేష్, సాకే మహేష్, పోతులయ్య, మహిళా మోర్చా నాయకురాలు వరలక్ష్మి, శారదమ్మ, రాధమ్మ, నాగరత్నమ్మ మంజుల కుసుమ జయరాం, గాయత్రి యాదవ్, నాగభూషణ, జింకా ప్రవీణ్, కొండమీద రాయుడు, గొట్లూరు అనిల్, చెన్నా ఆదినారాయణ, ఓం ప్రకాష్ గౌడ్, మహేష్ ప్రజాపతి, యువ మోర్చా కార్యకర్తలు, అనేక మంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుతో మరణించిన...
# కుటుంబానికి ప్రమాద బీమా.

చంద్రన్న బీమా తో... పాము కాటుకు గురైన కుటుంబానికి సహాయం.

గోనుగుంట్ల గంగమ్మ కుటుంబానికి ప్రమాద భీమా.

2 లక్షల రూపాయలు అందజేసిన మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత.



రాప్తాడు**సెప్టెంబర్ 01 నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం, రంగంపేట గ్రామానికి చెందిన గోనుగుంట్ల మాదన్న భార్య గోనుగుంట్ల గంగమ్మ పాముకాటు గురై మరణించినది. ఈ సంఘటన 2024లో జరిగినది. పాము కాటుకు గంగమ్మకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న కారణంగా కూటమి ప్రభుత్వం 2 లక్షల రూపాయలు ప్రమాద బీమా మంజూరు చేసింది. ఈ భీమా డబ్బులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సోమవారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబానికి చెక్కును పంపిణీ చేసింది. అనంతరం పరిటాల సునీత మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉండి ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే వారి కుటుంబ శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ కుటుంబం వీధిన పడకుండా ఆ కుటుంబానికి పార్టీ బాసటగా నిలవాలని ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారు. ఈ చెక్కును వారి కుటుంబానికి గ్రామస్తుల తో కలసి పంపిణీ చేసినందుకు సంతోషించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట టిడిపి కార్యకర్తలు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# శ్రమించిన హరీష్ ....ప్రజల సహకారం మరువలేనిది.

హరీష్ పర్యవేక్షణలో... వినాయక నిమజ్జన.

గణపతి నిమజ్జనోత్సవాల్లో హరీష్ బాబు ప్రత్యేక పర్యవేక్షణ.

మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలు %-% ధర్మవరం


బీజేపీ శ్రద్ధతో చేసిన ఏర్పాట్లు.

సత్య కుమార్ యాదవ్ సహకారం %-%కగ్గోలు హరీష్ బాబు

కృషి ఫలితంగా అద్భుత నిమజ్జన ఏర్పాట్లు



ధర్మవరం రూరల్ **సెప్టెంబర్ 01 నేషనలిస్ట్ హబ్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో గత 3 రోజులుగా శనివారం, ఆదివారం, సోమవారం వరుసగా జరిగిన గణపతి నిమజ్జనోత్సవాలు ఈసారి విశేషంగా నిలిచాయి. భక్తి శ్రద్ధలతో వేలాది మంది హైందవ భక్తులు తమ గణేశ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి, ధర్మవరం చెరువులో నిమజ్జనం చేశారు. ఈసారి నిమజ్జన మహోత్సవం ప్రత్యేకత ఏమిటంటే, మొత్తం కార్యక్రమం పూర్తిస్థాయిలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పర్యవేక్షణలో అత్యుత్తమంగా నిర్వహించబడింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్



యాదవ్, ముందుగానే అధికారులు, శాఖాధిపతులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆ ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయించడంలో హరీష్ బాబు కీలక పాత్ర పోషించారు. చెరువు వద్ద రెండు భారీ క్రేన్ల ఏర్పాటు, ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక ప్లాన్, భద్రతా చర్యలు, ఆరోగ్య మరియు విద్యుత్ శాఖల సమన్వయం %-% ప్రతి అంశం హరీష్ బాబు స్వయంగా పర్యవేక్షించారు. ఈ మూడు రోజులపాటు హరీష్ బాబు స్వయంగా నిమజ్జన ఊరేగింపులు ప్రారంభమయ్యే ప్రాంతాలన్నీ సందర్శించి, చెరువు వద్దకు చేరే వరకూ భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి ప్రయత్నించారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి తక్షణమే పరిష్కారం చూపించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ..... మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం హిందూ సమాజం తమ సనాతన సంప్రదాయాలను భక్తిశ్రద్ధలతో ఆచరించుకునేలా ఏర్పాట్లు చేయడం మనకు గర్వకారణం. ఈసారి నిమజ్జనాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, సజావుగా జరగడం సత్యకుమార్ యాదవ్ నాయకత్వం, అధికారుల కృషి, ప్రజల సహకారం ఫలితమే అని తెలిపారు. ధర్మవరం పట్టణంలోని అన్ని గణపతి మండపాలను స్వయంగా సందర్శించి, మండప నిర్వాహకులతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. వాలంటీర్లకు ప్రత్యేక సూచనలు ఇచ్చి, భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిమజ్జనాలను పూర్తి చేసుకునేలా మార్గదర్శకాలు అందించారు. చెరువు వద్ద అత్యవసర వైద్య బృందం, తాగునీటి సౌకర్యాలు, ట్రాఫిక్ కంట్రోల్ వంటి ఏర్పాట్లను కూడా తనిఖీ చేశారు. ఈ సంవత్సరం గణపతి నిమజ్జనోత్సవాల్లో హరీష్ బాబు పాత్రను భక్తులు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. ఆయన సమన్వయ కృషి వల్లే ఈ మూడు రోజులపాటు ధర్మవరం పట్టణంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, సురక్షితంగా, శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

# సాహిత్యకారులు సినిమాకి రాస్తే

%మంచి సాహిత్యం అనేది మానవ అనుభవాల, భావోద్వేగాల, తాత్త్విక ఆలోచనల సమాహారం. అది కేవలం పుస్తకాల్లో మాత్రమే బంధించబడదు. ఒక అద్దంలా గతాన్ని ప్రతిబింబించి, వర్తమానం మీద నిలబెట్టి, భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తుంది. అదే విధంగా సినిమా కూడా... మంచి సాహిత్యం అనేది మానవ అనుభవాల, భావోద్వేగాల, తాత్త్విక ఆలోచనల సమాహారం. అది కేవలం పుస్తకాల్లో మాత్రమే బంధించబడదు. ఒక అద్దంలా గతాన్ని ప్రతిబింబించి, వర్తమానం మీద నిలబెట్టి, భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తుంది. అదే విధంగా సినిమా కూడా సమాజానికి అద్దం లాంటిది. అది సాహిత్యం కంటే బలమైన ప్రభావాన్ని సమాజం మీద చూపిస్తుంది. దృశ్యరూపంలో, శ్రవ్యరూపంలో, తక్షణ ప్రభావంతో మనసును కదిలిస్తుంది. ఈ రెండు కళా మాధ్యమాలు కలిసినప్పుడు పుట్టేది ఒక బలమైన సృష్టి. అది వినోదానికో విలాసానికో పరిమితం కాకుండా కాలానికి సాక్ష్యంగా నిలిచి కదలి కదిలించే గొప్ప కృతి అవుతుంది. తెలుగు సినీ చరిత్రలో సాహిత్యకారుల పాత్ర ఆరంభం నుంచే ఉంది. భావుకత నిండిన గీతాలతో ఆత్రేయ, పద మాంత్రికతతో రాసిన పాటలతో ఆరుద్ర, దాశరథి, శ్రీశ్రీ, సినారె మొదలైన వారు సినిమాలకు వచ్చి తమదైన ముద్ర వేసి ప్రేక్షకుల మనసు దోచుకున్నారు. చలం, పాలగుమ్మి పద్మరాజు, కారా, అంపశయ్య నవీన్ వంటి వారి రచనలు సినిమాలుగా మారాయి. ఉన్నవ, తాపీ ధర్మారావు, గురజాడ, దేవులపల్లి, మల్లాది, త్రిపురనేని, విశ్వనాథ వంటి వారి సాహిత్యం ప్రత్యక్షంగానో పరోక్షంగానో సినిమాల్లో ప్రతిబింబించింది. సాహిత్యపు పద ప్రయోగ నైపుణ్యమైన జంధ్యాల హాస్యం, వ్యంగ్యం వెండితెరపై మెరిసింది. మొదట భక్తిరస ప్రధానంగా ప్రారంభమైన తెలుగు సినిమా, క్రమంగా రైతుజీవితం, మధ్యతరగతి సమస్యలు, మానవ సంబంధాలను చూపింది. 1980లలో సంగీత భరితమైన భక్తి రస చిత్రాలు మళ్లీ పుంజుకున్నాయి. అప్పటివరకు సాహిత్యకారులు సినిమా వెంటే నడిచారు. కానీ తర్వాతి కాలంలో కమర్షియల్ ధోరణులు బల పడ్డాయి. ఫైట్లు, పాటలు, గ్లామర్, హీరోయిజం ప్రధాన మయ్యాయి. సీరియస్ సాహిత్యం వెనుకబడ్డది. మంచి సాహిత్యం రాసే రచయితలకు సినిమాలకు మధ్య దూరం పెరిగింది. హీరో అభిమానం, వందల కోట్ల బడ్జెట్, వ్యక్తి పూజ ఇవన్నీ కొత్త ధోరణులుగా వెలిశాయి. ఈ మార్పులతో తెలుగు సినిమా రూపమే మారిపో యింది. జీవితాలను చూపకుండా వినోదం పేరుతో రొటీన్ ప్రేమ ఫార్ములాతో, హింస, మసాలాలు దట్టించిన సినిమాలే విజయాలను సాధించాయి. అలాంటి తెలుగు సినిమా నేల దిగడానికి చాలా సంవత్సరాలు పట్టింది. ఐతే ఇన్ని వ్యాపార వాణిజ్య ఒత్తిళ్ల మధ్యలో కూడా టి. కృష్ణ, ముత్యాల సుబ్బయ్య బి. నర్సింగరావు లాంటి ఎందరో దర్శకులు సాహిత్య విలువలు నిలబెట్టారు. టి. కృష్ణ సినిమాలు సామాజిక న్యాయం, వర్గపోరాటం, సమానత్వం అంశాలను కేంద్రీకరించగా, ముత్యాల సుబ్బయ్య తన సినిమాల్లో మానవ సంబంధాల సున్నిత కోణాలను చూపించారు. బి. నర్సింగరావు తెలంగాణ వాస్తవిక జీవితాలను, భాషను తెరకెక్కించాడు. అప్పుడప్పుడు చుక్క తెగిపడ్డట్టు కొన్ని సినిమాలు సామాజిక స్పృహను కలిగి సంభాషణల్లో కవిత్వ మాధుర్యాన్ని భావుకతను అందించాయి. తెలుగుతో పోల్చి చూసినప్పుడు తమిళ చిత్రసీమలో సినిమాకీ సాహిత్యానికీ సంబంధం మరింత బలంగా ఉంది. జయకాంతన్ నవలలు సామాజిక వాస్త వాలను అద్దంలా చూపించాయి. భారతిరాజా గ్రామీణ సాహిత్య సుగంధం అద్దిన కథలతో సినిమాలు తీశారు. మణిరత్నం చిత్రాల్లో జయమోహన్ రాసిన సంభాషణలు తాత్త్విక లోతును, మానవ సంబంధాల సంక్లిష్టతను ఆవిష్కరించాయి. మలయాళ సినీ రంగం సాహిత్యాధారిత చిత్రాలకు ఆదర్శంగా నిలిచింది. ఎం.టి. వాసుదేవన్ నాయర్ స్క్రిప్టులు మానవ జీవితాల సంఘర్షణను లోతుగా చూపించాయి. వయలార్, బషీర్ రచనలు సినిమాల్లో మానవతా విలువలను నింపాయి. అక్కడి సినిమాలు కేవలం వినోదపు సినిమాలు కావు. వాస్తవికత, మానవత్వం సమానంగా కలిసిన జీవన వాస్తవ చిత్రాలు. కరోనా తర్వాత ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌ల ఆవిర్భావం తెలుగు సినిమాకు కొత్త దిశను చూపింది. ప్రపంచ సినిమాలను చూడగల అవకాశం ప్రేక్షకులకు లభించింది. తమిళం, మలయాళం చిత్రాల బలమైన కథనశైలిని నూతనత్వాన్ని, జీవన వాస్తవికతను మన ప్రేక్షకులు ఆస్వా దించారు. వారి అభిరుచి మారింది. దీంతో చిన్న సినిమాలు, చిన్న దర్శకులు కూడా వెండితెర మీద నిలబడే అవకాశం పొందారు. రచయితలు దర్శకులు పూర్తి స్వేచ్ఛతో సాహిత్య విలువలు ఉన్న సినిమాలను తీసే అవకాశం వచ్చింది. ఇది సాహిత్య ఆధారిత చిత్రాలకూ రచయితలకు ఒక కొత్త దారిని చూపింది.

# కష్టకాలంలో భారత్-రష్యా కలిసి నడిచాయి
# పుతిన్?తో భేటీలో ప్రధాని మోదీ

### ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ ద్వైపాక్షిక సమావేశం- చైనాలోని టియాంజిన్ వేదికగా మోదీ, పుతిన్ పలు అంశాలపై చర్చించిన ఇరు దేశాధినేతలు



ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం భారత్-రష్యాల మధ్య సన్నిహిత సంబంధాలు ముఖ్యమైనవని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. కఠిన పరిస్థితుల్లోనూ భారత్-రష్యా భుజం భుజం కలిసి నడిచాయని అన్నారు. తియాంజిన్ వేదికగా ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం సహా రష్యా-ఉక్రెయిన్ సంక్షోభంపై చర్చించారు. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు చేపట్టే అన్ని చర్యలను స్వాగతిస్తున్నట్లు మోదీ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని వీలైనంత త్వరగా ముగించడం మానవాళికి శ్రేయస్కరమని వెల్లడించారు. ఈ యుద్ధం ముంగిపునకు శాంతియుత పరిష్కారం దిశగా అన్ని పక్షాలు నిర్మాణాత్మకంగా ముందుకు సాగుతాయని ఆకాంక్షించారు. ఇదే సమయంలో పుతిన్ భారత్ రాక కోసం ఎదురుచూస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ ఏడాది చివరిలో భారత్‌లో మోదీతో పుతిన్ చర్చలు జరుపనున్నారు. "పుతిన్‌ను కలవడం ఎప్పటికీ చిరస్మరణీయ అనుభవం. అనేక విషయాలపై సమాచార మార్పిడికి అవకాశం లభిస్తుంది. మేము నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాం. ఇరువైపులా క్రమం తప్పకుండా ఉన్నతస్థాయి భేటీలు జరిగాయి. రష్యా, భారత్ మంచి సంబంధాలు కలిగి ఉన్నాయి. ఇరుదేశాల బహుముఖ సంబంధాలను ఆస్వాదిస్తున్నాం. నేటి సమావేశం ఇరుదేశాల సంబంధాలకు గణనీయ ప్రోత్సాహాన్నిస్తుంది. ఈ ఏడాది డిసెంబర్‌లో 23వ శిఖరాగ్ర భేటీ కోసం 140 కోట్ల భారతీయులు ఎదురుచూస్తున్నారు. ఇరుదేశాల విశేష భాగస్వామ్య విస్తృతిని ప్రతిబింబిస్తుంది."

### నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

భారత్?- రష్యాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు తెలిపారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వకమైందని ప్రధాని మోదీ చెప్పారు. "భారత్?- రష్యా మధ్య సంబంధాల బలోపేతం కోసం ప్రధాని మోదీ, అధ్యక్షుడు పుతిన్? చర్చలు చేపట్టారు. ఇద్దరు కలిసి ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఆర్థిక, వాణిజ్య, ఎనర్జీ రంగాలపై చర్చించారు. ఉక్రెయిన్? సహా ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలపైనా మాట్లాడుకున్నారు." అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్?ధీర్? జైశ్వాల్ అన్నారు.

### 'గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక'

మరోవైపు ఈ భేటీలో మాట్లాడిన రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత ప్రధానితో భేటీ కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభిప్రాయపడ్డారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

### ఒకే కారులో వచ్చిన మోదీ, పుతిన్?

అంతకుముందు %బాజూ% సదస్సు తర్వాత ద్వైపాక్షిక చర్చల కోసం మోదీ, పుతిన్ ఒకే కారులో వెళ్లారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. "%బాజూ% సదస్సు వేదిక వద్ద కార్యక్రమాలు ముగిసిన తర్వాత అధ్యక్షుడు పుతిన్, నేను కలిసి ఒకే కారులో మా ద్వైపాక్షిక భేటీ వేదిక వద్దకు చేరుకున్నాం. ఇద్దరి మధ్య చర్చలు ఎప్పుడూ లోతుగా జరుగుతాయి" అని మోదీ అన్నారు.

## చికున్‌గున్యా తర్వాత కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడుతున్నారా..

# ఉపశమనం కోసం వంటింటి టిప్స్ ట్రై చేయండి..



చికున్‌గున్యా జ్వరం నుంచి కోలుకున్న తర్వాత కూడా కీళ్ల నొప్పులు చాలా ఇబ్బందికరంగా ఉంటాయి. ఎంత తీవ్రంగా ఉంటాయంటే.. లేచి నడవడం కూడా కష్టం అవుతుంది. చికున్‌గున్యా తగ్గిన తర్వాత కూడా కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే.. ఈ ఇంటి చిట్కాలను పాటించి చూడండి. తద్వారా కీళ్ళ నొప్పి నుంచి మంచి ఉపశమనం పొందవచ్చు, అవి ఏమిటంటే.. వర్షాకాలంలో చికన్‌గన్యా కేసులు తరచుగా పెరుగుతాయి. ఈ వ్యాధి దోమ కాటు వల్ల వస్తుంది. జ్వరం, వాంతులు, తలనొప్పి, శరీర నొప్పి వంటి లక్షణాలతో తీవ్ర ఇబ్బంది పడతారు. చికన్‌గున్యా వ్యాధి సోకిన వ్యక్తి శారీరకంగా బలహీనంగా ఉంటాడు. అదే సమయంలో ఈ జ్వరం కీళ్లను ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. ఈ నొప్పి చాలా ఎక్కువగా ఉంటుంది. కొంతమందికి కీళ్ళ నొప్పులను భరించడం కష్టం అవుతుంది. లేచి నడవడం కూడా సమస్యగా మారుతుంది. చికన్‌గున్యా వల్ల కలిగే కీళ్ల నొప్పులు దీర్ఘ కాలం ఉంటాయి. అటువంటి పరిస్థితిలో బాధితులు కీళ్ళ నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి వివిధ రకాల మందులు తీసుకుంటారు. అయితే చికన్‌గున్యా తర్వాత వచ్చే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని దేశీయ, వంటింటి సింపుల్ చిట్కాలున్నాయి. ఇవి కీళ్ల నొప్పుల నుంచి కొంతమేర ఉపశమనం కలిగిస్తాయి. ఆ చిట్కాలు ఏమిటో తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? ఎయిమ్స్‌లోని ఎముకలు, కీళ్ల నిపుణుడు డాక్టర్ అరుణ్ పాండే మాట్లాడుతూ.. చికన్‌గున్యా తర్వాత కీళ్ల నొప్పులు వాపు వల్ల వస్తాయని చెప్పారు. కనుక కీళ్లలో నొప్పి వచ్చినప్పుడల్లా నొప్పి ఉన్న ప్రాంతంలో ఐస్ ని అప్లై చేయండి. అంతేకాదు కీళ్లకు సంబంధించిన వ్యాయామం చేయండి. స్ట్రెచింగ్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కీళ్ల వాపును తగ్గిస్తుంది. నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఏ వస్తువులు తినాలి? చికన్‌గున్యా తగ్గిన తర్వాత కీళ్ల నొప్పులు ఉంటే ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డాక్టర్ అరుణ్ పాండే అంటున్నారు. దీని కోసం వీలైనంత ఎక్కువ ద్రవ పదార్ధాలను తీసుకోండి. దీని కోసం, వీలైనంత ఎక్కువ నీరు త్రాగండి. ఎందుకంటే శరీరంలో నీటి కొరత ఉన్నప్పటికీ కీళ్ల నొప్పులు వస్తాయి. దీనితో పాటు కొబ్బరి నీళ్ళు కూడా తీసుకోవచ్చు. మసాజ్ కూడా ముఖ్యం నిపుణుల అభిప్రాయం ప్రకారం ఆహారం , వ్యాయామంతో పాటు కీళ్ల మసాజ్ కూడా ముఖ్యం. దీని కోసం కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. అయితే కొబ్బరి నూనెతో తేలికగా చేతులతో మసాజ్ చేయాలనేది గుర్తుంచుకోవాలి. ఎక్కువ ఒత్తిడితో మసాజ్ చేస్తే.. కీళ్ల చర్మం దెబ్బతింటుంది. ఈ ఇంటి నివారణలన్నింటినీ చేయడం ద్వారా చికన్‌గున్యా తగ్గిన తర్వాత వచ్చే కీళ్ల నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

## గుడ్లు తినడం వల్ల డయాబెటిస్ వస్తుందా..? కొత్త అధ్యయనంలో షాకింగ్ విషయాలు..




గుడ్లు పోషకాలతో నిండి ఉంటాయి. కాబట్టి దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. అందుకే ఉదయం అల్పాహారం నుండి లంచ్, డిన్నర్ వరకు వివిధ రకాల వంటలలో ఉపయోగిస్తారు. కానీ, ఇటీవలి కాలంలో ప్రతిరోజూ గుడ్లు తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందా అనే ప్రశ్న తలెత్తింది. ఇంతకీ గుడ్లు తినడం ఆరోగ్యానికి హాని చేస్తుందా.? తాజా అధ్యయనం ఏం చెబుతుందో ఇక్కడ తెలుసుకుందాం...గుడ్లు పోషకాలతో నిండి ఉంటాయి. కాబట్టి దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. అందుకే ఉదయం అల్పాహారం నుండి లంచ్, డిన్నర్ వరకు వివిధ రకాల వంటలలో ఉపయోగిస్తారు. కానీ, ఇటీవలి కాలంలో ప్రతిరోజూ గుడ్లు తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందా అనే ప్రశ్న తలెత్తింది. అమెరికన్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ గుడ్లు తినేవారిలో టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం 7శాతం నుండి 15శాతం వరకు పెరుగుతుందని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ప్రజల నుండి డేటాను పరిశీలించిన తర్వాత ఈ ఫలితం వచ్చింది.అయితే, ప్రమాదం ప్రతిచోటా ఒకేలా ఉండదు. పాశ్చాత్య దేశాలలో గుడ్లను తరచుగా బేకన్, సాసేజ్, తెల్ల రొట్టె, వెన్నతో తింటారు. వీటిలో కొవ్వు, శుద్ధి చేసిన చక్కెర అధికంగా ఉండటం వల్ల డయాబెటిస్ ప్రమాదం పెరుగుతుంది. అయితే, ఆసియా దేశాలలో గుడ్లను కూరగాయలు, బియ్యం లేదా చిక్కుళ్ళతో తింటారు. ఇది గుడ్ల వల్ల కలిగే హానిని తగ్గిస్తుందని అధ్యయనం పేర్కొంది.కాబట్టి, గుడ్లు తినడం హానికరం కాదు. మీరు వాటిని ఎలా తింటారనేది ముఖ్యం. ఉదాహరణకు, గుడ్లను నూనె, నెయ్యి లేదా వెన్నలో వేయించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అంతే కాదు, ప్రాసెస్ చేసిన మాంసాన్ని వాటితో కలిపి తినడం వల్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. కానీ ఉడికించిన గుడ్లను కూరగాయలు లేదా ధాన్యాలతో తినడం ఆరోగ్యానికి మంచిది. గుడ్లలో అధిక-నాణ్యత ప్రోటీన్, విటమిన్ బి 12, కోలిన్, మంచి కొవ్వులు ఉంటాయి. కాబట్టి గుడ్లు తినడం పూర్తిగా మానేయవలసిన అవసరం లేదు. మీరు ఆరోగ్యంగా ఉంటే మీరు వారానికి 3 నుండి 6 గుడ్లు తినవచ్చు. కానీ, వాటిని ఉడికించిన లేదా కొద్దిగా నూనెతో తినడం మంచిది. మొత్తంమీద గుడ్లు హానికరం కాదు. డయాబెటిస్ ప్రమాదం మీరు వాటిని ఎలా తీసుకుంటారు, వాటితో మీరు ఎలాంటి ఆహారాన్ని కలిపి తింటున్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

## అరటి ఆకులో భోజనం చేస్తే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా?

భారతీయ సంస్కృతిలో ఆహారం తీసుకునే విధానం చాలా ముఖ్యమైనదిగా పరిగణించడం జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు వివిధ మార్గాల్లో ఆహారాన్ని వడ్డిస్తారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో అరటి ఆకులపై ఆహారం తినడం మంచిదని భావిస్తారు. ఇది వారి సంప్రదాయం, సంస్కృతిలో ఒక భాగం. వివాహాల నుండి పండుగలు, ఏదైనా ప్రత్యేక రోజు వరకు, దక్షిణ భారతదేశ ప్రజలు అరటి ఆకులపై ఆహారాన్ని వడ్డిస్తారు. అరటి ఆకులపై తినడం కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. జరుగుతుంది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు వివిధ మార్గాల్లో ఆహారాన్ని వడ్డిస్తారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో అరటి ఆకులపై ఆహారం తినడం మంచిదని భావిస్తారు. ఇది వారి సంప్రదాయం, సంస్కృతిలో ఒక భాగం. వివాహాల నుండి పండుగలు, ఏదైనా ప్రత్యేక రోజు వరకు, దక్షిణ భారతదేశ ప్రజలు అరటి ఆకులపై ఆహారాన్ని వడ్డిస్తారు. అరటి ఆకులపై తినడం కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని వైద్య నిపుణులు చెబుతారు. దీని కారణంగా ఇప్పుడు అనేక ఇతర ప్రదేశాలలో అరటి ఆకులను ఆహారం తినడానికి ఉపయోగిస్తున్నారు.భారతీయ సంస్కృతిలో ఆహారం తీసుకునే విధానం చాలా ముఖ్యమైనదిగా పరిగణించడం జరుగుతుంది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు వివిధ మార్గాల్లో ఆహారాన్ని వడ్డిస్తారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో అరటి ఆకులపై ఆహారం తినడం మంచిదని భావిస్తారు. ఇది వారి సంప్రదాయం, సంస్కృతిలో ఒక భాగం. వివాహాల నుండి పండుగలు, ఏదైనా ప్రత్యేక రోజు వరకు, దక్షిణ భారతదేశ ప్రజలు అరటి ఆకులపై ఆహారాన్ని వడ్డిస్తారు. అరటి ఆకులపై తినడం కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని వైద్య నిపుణులు చెబుతారు. దీని కారణంగా ఇప్పుడు అనేక ఇతర ప్రదేశాలలో అరటి ఆకులను ఆహారం తినడానికి ఉపయోగిస్తున్నారు.

## ఉదయం నిద్ర లేవగానే మీకు ఛాతీ నొప్పి వస్తుందా? ఇది ఏ వ్యాధి లక్షణమో తెలుసా?



పాట్నాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ అయిన డాక్టర్ నేహా నవేలి మాట్లాడుతూ.. ఉదయం లేదా తెల్లవారుజామున ఛాతీ నొప్పిని తేలికగా తీసుకోకూడదు. ఇది గుండె జబ్బులకు ముందస్తు సంకేతం కావచ్చు. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, ధూమపానం చేసేవారిలో..చాలా మందికి ఉదయం నిద్రలేవగానే ఛాతీ నొప్పి అనేది ఒక భయంకరమైన లక్షణంగా అనిపిస్తుంది. మనం దానిని అలసట, గ్యాస్ లేదా అసిడిటీతో ముడిపెట్టి తరచుగా విస్మరిస్తాము. కానీ అది నిరంతరం సంభవిస్తే అది ఏదైనా తీవ్రమైన వ్యాధికి సంకేతం కూడా కావచ్చు. ప్రతిరోజూ ఉదయం ఛాతీ నొప్పిగా అనిపిస్తే దానిని తేలికగా తీసుకోకూడదు. దాని గురించి వివరంగా తెలుసుకోవడం చాలా ముఖ్యం. వైద్యులు తెలిపిన ప్రకారం..ఛాతీ నొప్పి సాధారణ కారణాలుఆమ్లత్వం, వాయువు: రాత్రి ఆలస్యంగా తినడం లేదా కారంగా ఉండే ఆహారం తినడం వల్ల కడుపులో గ్యాస్, ఆమ్లత్వం ఏర్పడుతుంది. దీనివల్ల ఉదయం నిద్ర లేవగానే ఛాతీలో మంట, నొప్పి వస్తుంది.కండరాల నొప్పి: తప్పు స్థితిలో నిద్రపోవడం లేదా ఎక్కువ కష్టపడి పనిచేయడం వల్ల కండరాల ఒత్తిడి ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితిలో ఉదయం ఛాతీ నొప్పి అనుభూతి చెందుతుంది.శ్వాస సమస్యలు: బ్రోన్కైటిస్, ఆస్తమా లేదా శ్వాస సమస్యలు ఉన్న రోగులు ఉదయం వేళల్లో ఎక్కువ నొప్పి, బిగుతుగా అనిపించవచ్చు.గుండెపోటు ప్రారంభ లక్షణాలు:మీరు ఉదయం నిద్రలేవగానే మీ గుండెలో ఒత్తిడి, నొప్పి లేదా మంటగా అనిపిస్తే, చెమటలు పట్టడం, అలసట లేదా తలతిరుగుతున్నట్లు అనిపిస్తే, అది తీవ్రమైన గుండె సమస్యకు సంకేతం కావచ్చు.అంజినా:ఇది గుండె జబ్బు. రక్త ప్రవాహం తగ్గడం వల్ల ఛాతీ నొప్పి వస్తుంది. ఉదయం పూట ఇది ఎక్కువగా అనిపించవచ్చు. అంజినా అనేది గుండె కండరానికి సరిపడినంత రక్తం అందకపోవడం వల్ల కలిగే ఒక రకమైన ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం. దీన్ని యాంజినా పెక్టోరిస్ అని కూడా అంటారు. ఇది గుండె జబ్బులకు ఒక ముఖ్యమైన సంకేతం. అలాగే గుండెకు రక్త ప్రవాహం తగ్గడం వల్ల వస్తుందిగ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి (%+జు=ఐ)ఆహారం పదే పదే పైకి వస్తుంటే, ఛాతీలో మంటగా ఉంటే అది %+జు=ఐ% లక్షణం కావచ్చుఇంట్లో ఎంత నగదు ఉంచుకోవచ్చు.. ఆదాయపు పన్ను నియమాలు ఏంటి?నొప్పితో పాటు శ్వాస ఆడకపోవడం, చెమటలు పట్టడం, తల తిరగడం లేదా వాంతులు.నొప్పి చేయి, దవడ లేదా వీపు వరకు వ్యాపిస్తుంది.మీరు అలాంటి లక్షణాలను చూసినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. వైద్యుని సలహా..పాట్నాలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ అయిన డాక్టర్ నేహా నవేలి మాట్లాడుతూ.. ఉదయం లేదా తెల్లవారుజామున ఛాతీ నొప్పిని తేలికగా తీసుకోకూడదు. ఇది గుండె జబ్బులకు ముందస్తు సంకేతం కావచ్చు. ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, ధూమపానం చేసేవారిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల సకాలంలో %జుజ+%, రక్త పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం అని అంటున్నారు.నివారణ చర్యలు:రాత్రి భోజనం త్వరగా, తేలికగా తినండి.ధూమపానం, మద్యం నుండి దూరంగా ఉండండి.ప్రతిరోజూ వ్యాయామం చేయండి. అలాగే మీ బరువును అదుపులో ఉంచుకోండి.ఎక్కువ ఒత్తిడిని నివారించండి. అలాగే తగినంత నిద్ర పొందండి.ఉదయం నిద్ర లేవగానే ఛాతీ నొప్పి కేవలం గ్యాస్ లేదా అలసట వల్ల మాత్రమే కాదు. ఇది గుండె జబ్బులకు ప్రధాన సంకేతం కూడా కావచ్చు. కాబట్టి ఈ సమస్య పదే పదే వస్తుంటే వెంటనే తనిఖీ చేయించుకుని వైద్యుడిని సంప్రదించండి.(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

## ఈ మూడింటిని మీ ఆహారంలో చేర్చితే.. గ్యాస్ట్రిక్ సమస్యకు చూమంత్రం వేసినట్టే.. మళ్లీ మీ దరిచేరవు!



మారుతున్న లైఫ్ స్టైల్, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిలో ముఖ్యంగా చాలా మంది ఎదుర్కొనేది కడుపునొప్పి, గ్యాస్ట్రిక్ సమస్య. ఈ సమస్య నుండి బయటపడటానికి జనాలు వివిధ మందులు తీసుకుంటారు. కానీ ఇవి ఈ సమస్యకు పూర్తి పరిష్కారాన్ని అందించవు. కానీ మన ఇంటి పరిసరాల్లో లభించే కొన్ని వస్తువులు ఈ సమస్యకు పరిష్కారం చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం పదండి.మనం ఆరోగ్యంగా ఉండాలన్నా, మనం తిన్నం ఆహారం మంచిగా జీర్ణమై శరీర భాగాలకు వెళ్లాలన్నా మనకు బలమైన జీర్ణవ్యవస్థ అవసరం. అందుకే మన జీర్ణవ్యస్థను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. కానీ ఇటీవల కాలంలో ఫాస్ట్‌లైఫ్, ప్రాసెస్ చేసి ఆహార పదార్థాలను తీసుకోవడం అనే ప్రజలు పేగు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దీంతో మనకు కడుపు నొప్పులు, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు వస్తున్నాయి. వీటిని తగ్గించుకోవడానికి చాలా మంది చాలా రకాలుగా ప్రయత్నించి ఉంటారు. కానీ ఈ సమస్య నుంచి పూర్తిగా ఉపసమనం పొందలేకుంటారు. కానీ మన ఇంటి పరిసరాల్లో దొరికే కొన్ని వస్తువులతో ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేంటనే విషయానికి వస్తే..గ్యాస్ట్రిక్ సమస్యకు చెక్ పెట్టే ఆహార పదార్థాలుకలబంద: కలబంద చర్మానికి, జుట్టుకు మాత్రమే కాకుండా మన జీర్ణవ్యవస్థను మెరుగుపర్చడానికి కూడా ఉపయోగపడుతుంది. కలబంద జెల్ అనే మన కడుపు మంట, గ్యాస్‌ను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి మలబద్ధకం, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలు ఉన్న వారు ప్రతిరోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత అర గ్లాసు కలబంద జ్యూస్‌ను తీసుకోవడం ద్వారా ఆ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే దీన్ని తాగడం ద్వారా మన పేగులు శుభ్రపడుతాయి. కడుపు నొప్పి నుండి కూడా త్వరగా ఉపశమనం కలిగిస్తుంది.ఉసిరి: ఆయుర్వేదంలో, ఉసిరకాయను పండ్ల అమృతం అని పిలుస్తారు. దీనిని మన ఆహారంలో చేర్చుకోవడం ద్వారా గ్యాస్, అసిడిటీ, కడుపు నొప్పి వంటి సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని చెబుతారు. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఉసిరి రసం తాగడం వల్ల మన కడుపు శుభ్రపడుతుందని.. దీని వల్ల మనకు ఎలాంటి జీర్ణ సమస్య రావని నిపుణులు చెబుతున్నారు. అలాగే మీరు ఉసిరి ఒక్కటే తినలేకపోతే.. దాన్ని తేనెతో కలిపి తీసుకోండి. ఇలా చేయడం వల్ల కూడా గ్యాస్, శరీరంలోని అంతర్గ వాపు నుండి మీరు తక్షణ ఉపశమనం పొందవచ్చు.త్రిఫల పొడి : కడుపు సంబంధిత సమస్యలకు త్రిఫల పొడి ఒక దివ్యౌషధం అని చెబుతారు. పడుకునే ముందు 1 టీస్పూన్ త్రిఫల పొడిని గోరువెచ్చని నీటిలో కలిపి తాగడం వల్ల కడుపు నొప్పి, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు అన్ని తగ్గుతాయి. అలాగే ఇది మన ప్రేగు ఆరోగ్యాన్ని కూడా బలోపేతం చేస్తుంది. త్రిఫల పొడిని రోజూ తీసుకోవడం వల్ల మన శరీరంలోని హానికరమైన విషం తొలగిపోతుంది. అలాగే కడుపు తేలికగా ఉంటుంది.జీవనశైలిలో తీసుకోవాల్సిన ఇతర మార్పులుమీరు ఆరోగ్యంగా ఉండాలంటే పైన పేర్కొన్న చిట్కాలను పాటించడంతో పాటు, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. సమయానికి తినడం, మీ శరీరానికి సరపడ నిద్రపోవడం, రోజూ యోగా చేయడం వంటికి అలవాటు చేసుకోవడం వల్ల మీ జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇక ఆహారం విషయానికి వస్తే.. నూనె, సుగంధ ద్రవ్యాలు, ఇతర జంక్ ఫుడ్స్‌కు కొద్దిగా దూరంగా ఉండండి. ప్రతిరోజూ ప్రాణాయామం, ధ్యానం చేయండి. దీని వల్ల కడుపు సంబంధిత సమస్యలు చాలా వరకు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

## తామర వేర్లతో ఆరోగ్య ప్రయోజనాలు.. తెలిస్తే వదలరు.. ఫాస్ట్‌గా బరువు తగ్గాలనుకుంటే



లోటస్ రూట్‌ను వంటలలో వివిధ రూపాల్లో ఉపయోగించవచ్చు. దీనిని సూప్‌లు , స్టైర్-ఫ్రైస్, సలాడ్‌లు లేదా చిప్స్‌గా తయారు చేసుకోవచ్చు. దీనిని తాజాగా లేదా ఉడికించి కూడా తినవచ్చు. ఇది రుచికరమైనది, మంచి పోషకాలను అందిస్తుంది. ఇలాంటి సహజ ఆహారాన్ని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు.అన్ని పుష్పాలలో కమలం ప్రత్యేకమైనది. ఎందుకంటే దీనిని ప్రధానంగా దేవుని పూజలో మాత్రమే ఎక్కువగా ఉపయోగిస్తారు. అంతే కాదు, బురదలో పెరిగినప్పటికీ దాని పవిత్ర స్థానం కారణంగా దీనికి చాలా ప్రాముఖ్యత ఉంది. దీనిని అలంకరణ కోసం మాత్రమే కాకుండా దాని వేర్లకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. దాని గురించి పూర్తి సమాచారం ఇక్కడ తెలుసుకుందాం లోటస్ రూట్ అనేది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే అద్భుతమైన సహజ ఆహారం. ఈ రూట్ తామర మొక్క భూగర్భ భాగం నుండి వస్తుంది. దీనిని ఆసియా వంటకాల్లో విస్తృతంగా ఉపయోగిస్తారు. ఇది రుచికరమైనది మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా అనేక పోషకాలను అందిస్తుంది. ఈ వేర్లు శరీరాన్ని బలోపేతం చేస్తాయి. వీటిని ఆన్‌లైన్ ఈ-కామర్స్ సైట్‌లలో లేదంటే ఆయుర్వే ఔషధ దుకాణాలలో కొనుగోలు చేయవచ్చు.లోటస్ రూట్ విటమిన్ సి అద్భుతమైన మూలం. అంతే కాదు, ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. దీని యాంటీఆక్సిడెంట్ శక్తి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. ఇది క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుండి రక్షిస్తుంది. అదనంగా, లోటస్ రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది.బంగారు, వెండి ఆభరణాలు పింక్ పేపర్లోనే ఎందుకు చుట్టి ఇస్తారు?ఈ వేరులో పొటాషియం, ఇనుము ఖనిజాలు కూడా ఉన్నాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో, రక్తహీనతను నివారించడంలో సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుకోవడంలో పొటాషియం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇనుము కంటెంట్ రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్‌ను రవాణా చేయడంలో సహాయపడుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే దీని తక్కువ గ్లైసెమిక్ సూచిక రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతుంది.ఇటీవలి అధ్యయనాల ప్రకారం, తామర వేరులో శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయని కనుగొనబడింది. ఇది శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఆర్థరైటిస్ వంటి సమస్యలతో బాధపడేవారికి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా, ఈ వేరు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఇందులో ఉండే విటమిన్లు చర్మ కణాల పునరుత్పత్తిని ప్రోత్సహిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఎక్కువ సమయం ఆకలిని నియంత్రిస్తాయి.లోటస్ రూట్‌ను వంటలలో వివిధ రూపాల్లో ఉపయోగించవచ్చు. దీనిని సూప్‌లు , స్టైర్-ఫ్రైస్, సలాడ్‌లు లేదా చిప్స్‌గా తయారు చేసుకోవచ్చు. దీనిని తాజాగా లేదా ఉడికించి కూడా తినవచ్చు. ఇది రుచికరమైనది, మంచి పోషకాలను అందిస్తుంది. ఇలాంటి సహజ ఆహారాన్ని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

## చపాతీలపై నెయ్యి వేసుకుని తింటున్నారా..?

# శరీరంలో ఏం జరుగుతుందో తెలిస్తే..

చాలా మందికి రోజువారీ భోజనంలో నెయ్యిని చేర్చుకునే అలవాటు ఉంటుంది. ముఖ్యంగా కొంతమంది చపాతీని నెయ్యితో తినడానికి ఇష్టపడతారు. కానీ, చపాతీని నెయ్యితో తినడం రుచికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిదని చాలామందికి తెలియదు. నెయ్యితో చపాతీ తినడం ద్వారా మీరు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను కూడా తగ్గించుకోవచ్చునని మీకు తెలుసా..? ఆయుర్వేద ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం...కొంతమంది పప్పు, అన్నం నెయ్యితో తినడానికి ఇష్టపడతారు. మరికొందరు నెయ్యితో ఇడ్లీ, చపాతీ, రోటీ తినడానికి ఇష్టపడతారు. నెయ్యి-రోటీ లేదా చపాతీ తినడం ఆరోగ్య పరంగా ప్రయోజనకరం అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే ఆయుర్వేదంలో నెయ్యిని అమృతంగా పిలుస్తారని చెబుతున్నారు. అంతే కాదు, నెయ్యితో చేసిన చపాతీ తినడం కేవలం రుచికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. నెయ్యితో చేసిన చపాతీ తినడం ద్వారా మీరు ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను కూడా తగ్గించుకోవచ్చునని చెబుతున్నారు.ఈ రోజుల్లో అందరూ ఫిట్‌నెస్, డైట్ పై ఎక్కువ దృష్టి పెడుతున్నారు. అందుకే ఆరోగ్యకరమైన ఆహారాలకు మాత్రమే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ కారణంగా నెయ్యి మన శరీరానికి చాలా అవసరం. ముఖ్యంగా చపాతీతో నెయ్యి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, సైడ్ ఎఫెక్ట్స్ ఏంటి..? అలాగే నెయ్యి ఎంత పరిమాణంలో తినడం మంచిది ఇక్కడ తెలుసుకుందాం..బంగారు, వెండి ఆభరణాలు పింక్ పేపర్లోనే ఎందుకు చుట్టి ఇస్తారు?నెయ్యిలో ఉండే మంచి కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇది ఆరోగ్యాన్ని అందించడంతో పాటు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. నెయ్యిలోని విటమిన్లు ఐ, మెదడు, చర్మానికి మేలు చేస్తాయి. మెదడు అభివృద్ధి, దృష్టి, చర్మ మెరుపు, జుట్టు బలాన్ని ప్రోత్సహిస్తాయి. వీటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల మీకు ప్రయోజనం చేకూరడమే కాకుండా, ఒకేసారి బహుళ ప్రయోజనాలను కూడా అందిస్తుంది.బరువు నియంత్రణలో ఉపయోగపడుతుంది:నెయ్యిని సరైన మొత్తంలో తీసుకోవడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. జీవక్రియ బాగా ఉన్నప్పుడు, శరీరంలో కొవ్వు పేరుకుపోదు, బరువు కూడా నియంత్రించబడుతుంది. నెయ్యిని సరైన మొత్తంలో తీసుకుంటే శరీరంలో కొవ్వు పేరుకుపోదు.గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:మీరు స్వచ్ఛమైన దేశీ ఆవు నెయ్యిని తీసుకుంటే అది మీ గుండెకు మేలు చేస్తుంది. ఇందులో ఉండే %జూూా% (కంజుగేటెడ్ లినోలెయిక్ ఆమ్లం) రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.రోగనిరోధక శక్తిని పెంచుతుంది:నెయ్యిలోని యాంటీఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. నెయ్యిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వ్యాధులు దూరంగా ఉంటాయి. నెయ్యి గుణాలు శరీరాన్ని బలపరుస్తాయి. దీని కారణంగా అనేక వ్యాధులను శరీరం నుండి దూరంగా ఉంచవచ్చు.ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు 1 లేదా 2 టేబుల్ స్పూన్లు లేదా 5 నుండి 10 గ్రాముల నెయ్యి తీసుకోవచ్చు. మీరు శారీరకంగా చురుకుగా ఉంటే, మీరు కొంచెం ఎక్కువగా తీసుకోవచ్చు, కానీ మీకు గుండె జబ్బులు, మధుమేహం లేదా అధిక బరువు ఉంటే నెయ్యి తీసుకునే ముందు ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి.

## జనసేన పార్టీలో చేరిన ఇడుపులపాయ మాజీ సర్పంచ్



వేంపల్లె : ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేన పార్టీలో చేరారు. అదివారం విశాఖపట్నంలో ఉన్న జనసేనా నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇడుపులపాయ మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి జనసేనా కండువాను వేసుకున్నాడు. ఇడుపులపాయ పంచాయతీ పరిధిలో కాపు వర్గానికి చెందిన వారు ఎక్కువగా ఉన్నారు. మాజీ సిఎం జగన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గంలోని ఇడుపులపాయ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ చలపతి జనసేనలో చేరడంతో వైసీపీ పార్టీకి బీటలు పడ్డాయాని పలువురు అంటున్నారు. కాపు వర్గానికి చెందిన మరి కొందరు జనసేనాలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వ పాలనలో స్థానిక నాయకులు కారణంగా అ న్యాయం జరగడంతో నే జనసేనా పార్టీలో చేరినట్లు మాజీ సర్పంచ్ పోతిరెడ్డి చలపతి చెప్పారు.

## వినాయకుడి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

### టిడిపి నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



కడప : కడప నగరం 9వ డివిజన్ గంగమ్మ దేవాలయం దగ్గర ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల 6వ రోజు విఘ్నేశ్వర హెూమం కార్యక్రమాలు పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో అందరూ క్షేమంగా అభివృద్ధి, ఆనందం నిండిన జీవితం నిండుగా అందరికీ వినాయకుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటునాటు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు ఎం వి కృష్ణారెడ్డి , సుబ్బరాయుడు చిన్న, సుబ్రమణ్యం,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పత్తి చంద్రశేఖర్



అనంతపురం,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా జనసేన పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తన పై ప్రగాఢ విశ్వాసంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అప్పగించిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీలు నాగబాబు, హరిప్రసాద్, జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పర్యటన వివరాలు









అనంతపురం : స్థానిక కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఒంటిమిద్ది గ్రామంలోని 3 వ, 6 వ వార్డులలో తలారి రంగయ్య గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' విస్తృత స్థాయి సమావేశం లో, ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ వైఎస్ఆర్సీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు శ్రీ అనంత వెంకటరామిరెడ్డి వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు శ్రీ నరేష్‌రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు నేరుగా బ్యాంకు ఖాతాలకు జమచేసి, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక నాయకుడు మన జగన్ మోహన్ రెడ్డి గారని, కాని ప్రస్తుత ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల అమలు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున నాయకులు ప్రశ్నించినపుడు మాత్రమే ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అందిస్తున్నారని, పూర్తి చిత్తసుద్ధి తో కాకుండా, ప్రజలను మభ్యపెట్టే ధోరణిలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రతి కార్యకర్త వాస్తవాలను 'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' ద్వారా ప్రతి ఇంటికి చేరవేసి, ప్రజలను చైతన్య పరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ తిప్పేస్వామి ఉమా మహేశ్వర నాయుడు వైసీపీ సీనియర్ నాయకులు, స్థానిక జడ్పిటీసి, ఎంపీపీ, మహిళా నాయకులు, వైసీపీ అనుబంధ సంఘాల నాయకులు మరియు పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఆర్థికంగా ధీమా

### అర్హులైన అందరికీ పెన్షన్లు ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే బండారు శ్రావణి



శింగనమల నియోజకవర్గము :: శింగనమల మండలంలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ డబ్బులు పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు పాల్గోని,ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు మాట్లాడుతూ దేశంలోనే పింఛన్ల సంక్షేమ పథకానికి ఆద్యులు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ గారని పేర్కొన్నారు. దశాబ్దాల క్రితమే పేదలకు ఆర్థికంగా ఆదుకోవడమైనది. ఎన్టీఆర్ గారి తర్వాత పింఛన్ల ను రూ.200 నుండి రూ.2000 కు,రూ.3000 నుండి రూ.4000 కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కిందన్నారు ఈరోజు అర్హులైన దివ్యాంగులందరికీ పింఛను ఇవ్వడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాంగ పెన్షన్లు పొందారని, అటువంటి పింఛన్ల తొలగింపుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని. అయితే కొన్ని కారణాలతో వెరిఫికేషన్లో అర్హులకు కూడా నోటీసులు రావడం బాధాకరం. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అర్హులైన ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, అర్హులైన అందరికీ దివ్యాంగ పింఛన్ ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు మేరకు అర్హులైన వారందరికీ పింఛన్ల డబ్బులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

## అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన 108ను ప్రారంభించిన మంత్రి పయ్యావుల కేశవ్




అనంతపురం : ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ సహచర ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు రాబోయే తరాలకు కూడా స్ఫూర్తిదాయకం

2తెలుగు రాష్ట్రాల్లో ఆయన చేసిన అభివృద్ధి ఎప్పటికీ ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి

చంద్రబాబు సీఎంగా పదవి చేపట్టి 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా సంబరాలు

మంత్రులతో కలిసి ఆర్.అండ్.బి అతిథి గృహంలో కేక్ కటింగ్





అనంతపురం అర్బన్, : ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండాలన్నది రాబోయే తరాలకు కూడా సీఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తిగా నిలుస్తారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో అనంతపురం పార్లమెంట్ కి సంబంధించిన కీలక సమావేశం ఆర్.అండ్.బి అతిథి గృహంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి మంత్రి టీజీ భరత్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బిసి శాఖ మంత్రి సవిత, ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా అబ్జర్వర్ కోవెలమూడి నాని, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి 30ఏళ్లు పూర్తైన సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో కూడా ఒక యువకుడిలా రాష్ట్రం కోసం శ్రమిస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ప్రజల వద్దకే పాలన మొదలుకొని ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన ఆద్యుడు చంద్రబాబు అన్నారు. సాంకేతిక విజ్ఞానాన్ని పేదింట విద్యార్థులు అభ్యసించే విధంగా చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణంలో ఏపీని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ.. ముఖ్యమంత్రిగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. ఆనాడు హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా.. ఈరోజు అమరావతిని ప్రపంచం అబ్బురపడేలా తీర్చిదిద్దుతున్న చంద్రబాబు నాయకత్వంలో పని చేయడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ రోజు ఎమ్మెల్యేగా ఉన్నానంటే ఆయన చలువేనన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## ప్రజల సొమ్ముతో రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్నాడు

ఆదాయం వచ్చే చోట.. 30లక్షల ఖర్చు వచ్చేలా చేశాడు

జగన్ రెడ్డిపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు

9, 31వ డివిజన్లు, రుద్రంపేటలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అనంతపురంని రాష్ట్రంలోనే నెంబర్-1గా నిలుపుతామన్న దగ్గుపాటి











అనంతపురం అర్బన్,: ఐదేళ్లపాటు రాచరికపు పాలన సాగించిన జగన్ రెడ్డి రుషికొండపై 500 కోట్లతో ఒక ప్యాలెస్ నిర్మించుకున్నాడని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కమిషనర్ బాలస్వామి, టిడిపి రాష్ట్ర నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన ఉదయం పింఛన్లు పంపిణీ చేశారు. 9, 31 వ డివిజన్ తో పాటు రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్ నందు ఇంటింటికి వెళ్తూ పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి ప్రతినెలా ఒకటవ తేదీన ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇస్తున్నారా లేదా అని కూడా ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ పై అన్నిచోట్ల హర్షం వ్యక్తమవుతోందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోనే 12.72 కోట్ల రూపాయల పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 125 కోట్ల రూపాయల మేర పింఛన్లు ఇస్తున్నట్లు చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 5 కీలక హామీలు నెరవేర్చామని దగ్గుపాటి అన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ యాక్ట్ రద్దు వంటివి చేశామన్నారు. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా కల్పించమన్నారు. ఏడాదిలోనే 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకురావడమే కాకుండా.. 10 లక్షల ఉద్యోగాలు కూడా తెచ్చారని.. ఇందులో మంత్రి నారా లోకేష్ కృషి ఎంతో ఉందన్నారు. రానున్న నాలుగేళ్లలో 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు రికార్డు టైంలో పూర్తిచేసి 3700 క్యూసెక్కుల మేర నీరు జిల్లాకు తీసుకొస్తున్నామన్నారు. శ్రీశైలం నుంచి కుప్పంకి నీరు తీసుకెళ్లారంటే అది చంద్రబాబు కృషి వలన మాత్రమేనన్నారు. జగన్ రెడ్డి పాలనలో కనీసం తట్టెడు మట్టి కూడా ఎత్తలేదని విమర్శలు చేశారు. అక్టోబర్-2 నాటికి డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను పూర్తిగా తరలిస్తామన్నారు. డంపింగ్ యార్డ్ ను కూడా తరలించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. అనంతపురంని రాష్ట్రంలోని నెంబర్ వన్ గా నిలుపుతామన్నారు. రుషికొండపై గతంలో ప్రభుత్వానికి ప్రతి నెల 7 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ డబ్బులు పంపిణీ

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ









శింగనమల మండలం, : శింగనమల మండలంలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ డబ్బులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల డబ్బులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. దేశంలోనే పింఛన్ల సంక్షేమ పథకానికి ఆద్యులు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్. దశాబ్దాల క్రితమే పేదలకు ఆర్థికంగా ఆదుకున్న ఘనత ఎన్టీఆర్ గారిది. ఆ తర్వాత పింఛన్లను రూ.200 నుంచి రూ.2000 కు, రూ.3000 నుండి రూ.4000 కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కే దక్కుతుంది. గత వైసీపీ ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాంగ పెన్షన్లు పొందారు. అలాంటి పింఛన్ల తొలగింపునకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అయితే కొన్ని కారణాలతో వెరిఫికేషన్లో అర్హులకు కూడా నోటీసులు రావడం బాధాకరం. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అర్హులైన ఏ ఒక్కరికి అన్యాయం జరగదని, అర్హులైన అందరికీ దివ్యాంగ పింఛన్ ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి

## గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం: ఉమామహేశ్వర నాయుడు



అనంతపురం: ఎప్పుడు ఎన్నికలు జరిగినా గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం అని కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు.. 01-09-2025 న అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని ఒంటిమిద్ది గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్ రెడ్డి,%మీజ% మంగమ్మ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ,కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, మాదినేని ఉమామహేశ్వర నాయుడు బోయ తిప్పేస్వామిలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ నవరత్నాల పేరుతో రాష్ట్ర ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమాన్ని అందించి చెప్పిన హామీలు అన్నిటిని అమలు చేసిన గొప్ప ముఖ్యమంత్రిగా మన వై.యస్. జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచారని కానీ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేశారని దాన్ని ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గానికి చెప్పిన హామీలు అమలు చేయకపోగా ఆయన సంస్థ ద్వారా 114 చెరువులకు నీళ్లు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిచాక మాత్రం కుప్పం నియోజకవర్గానికి మూడు నెలల్లో నీళ్లు తీసుకుపోయాడని ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు పంగనామాలు పెట్టాడని నియోజకవర్గం లో స్టాంపులు, లిక్కర్, ఇసుక మాఫియాతో వాళు అభివృద్ధి చెందుతున్నారని మండిపడ్డారు. అందువలన మనమందరం సమిష్టిగా కష్టపడి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కన్వీనర్లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఏ ఆర్ టీ, సరోగసీ సెంటర్స్ నిబంధనలు పాటించాలి

### డా .ఈ బి దేవి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి

అనంతపురం, వైద్యం,: జిల్లాలోని అన్ని ఏ ఆర్ టీ మరియు సరోగసీ క్లినిక్స్/సెంటర్లు కచ్చితంగా ఏ ఆర్ టీ యాక్ట్ 2021 మరియు సరోగసీ 2021 ప్రకారం నిబంధనలు పాటించాలని అలాగే ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం క్రింది మార్గదర్శకాలు తప్పనిసరిపాటించాలన్నారు అన్ని ఏ ఆర్ టి క్లినిక్ లు, ఏ ఆర్ టీ బ్యాంకులు సంబంధిత అప్రొప్రియేట్ అథారిటీ వద్ద తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు ఐ వి యఫ్ , ఐ సి ఐ యస్ వంటి చికిత్సలు కేవలం అర్హులైన నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే జరగాలిఅన్నారు రోగుల నుండి అవగాహనతో కూడిన సమ్మతి తప్పనిసరిగా పొందాలి.అన్నారు గుడ్డు/వీర్యం/భ్రూణాల విక్రయం పూర్తిగా నిషేధం. కేవలం పరోపకార సరోగసీ కి మాత్రమే అనుమతి, వాణిజ్య సరోగసీ మరియు బ్రోకర్లు పూర్తిగా నిషేధం. సరోగేట్ తల్లుల ఆరోగ్యం, గౌరవం మరియు హక్కులు కాపాడాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించిన ఏ ఏ ఆర్ టీ/సరోగసీ క్లినిక్ పై అయిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. ప్రజలు వంధ్యత్వ చికిత్స కోసం తప్పనిసరిగా నమోదైన క్లినిక్‌లను మాత్రమే సంప్రదించాలి. వాణిజ్య సరోగసీ ప్రకటనలు లేదా బ్రోకర్ల ప్రలోభాలకు లోనుకావద్దు.అని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి తెలియపరిచారు .

## 'డ్రగ్స్ వద్దు బ్రో భవిష్యత్తు బాగుండాలి"






అనంతపురం, క్రైమ్,: అనంతపురం పట్టణంలోని ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వలన కలిగే ఆరోగ్య సమస్యలు, చదువులో వెనుకబాటుతనం, మానసిక అశాంతి, కుటుంబ సంబంధాల చెడిపోవడం, భవిష్యత్తు జీవితంపై ప్రతికూల ప్రభావం వంటి అంశాలను వివరంగా తెలియజేశారు. అదేవిధంగా మత్తు పదార్థాలు వాడితే చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు తప్పవని, డ్రగ్స్ వ్యాపారం, నిల్వ, వినియోగం చట్టపరంగా నేరమని అవగాహన కల్పించారు. విద్యార్థులను "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో ప్రేరేపిస్తూ, ఆరోగ్యకరమైన జీవన శైలి, క్రీడలు, పఠనం, నైపుణ్యాల అభివృద్ధి వంటి మంచి అలవాట్లలో మక్కువ పెంచుకోవాలని సూచించారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నంబర్ 1972 గురించి తెలియజేసి, ఎవరైనా మత్తు పదార్థాల బారిన పడితే లేదా అలాంటి సమాచారం తెలిసినప్పుడు వెంటనే సమాచారం అందించమని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు ఆసక్తిగా ప్రశ్నలు అడిగి, స్పష్టత పొందారు. జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీశ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, అనంతపురం తరఫున హనుమంతు సబ్-ఇన్‌స్పెక్టర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు



అనంతపురం అర్బన్, : అనంతపురం నగరంలో ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నాయకత్వంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వృద్ధులకు,వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఏపీ పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, ఈడిగ సాధికార రాష్ట్ర నాయకులు గోపాల్ గౌడ్, కురుబ సంఘం జిల్లా నాయకులు బండి కాశీ విశ్వనాధ్ సీనియర్ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

